Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com మంగళవారం 08 ఏప్రిల్ 2025 సంపుటి :2 సంచిక: 194 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-




## సింగపూర్‌తో కలసి పనిచేస్తాం


- ఫ్యూచర్ సిటీ, స్కిల్ వర్సిటీల ఏర్పాటు
- సింగపూర్ ప్రతినిధి బృందంతో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,ఏప్రిల్7(తెలంగాణ వీణ):

ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియన్ స్కిల్ యూనివర్సిటీల ఏర్పాటు లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఐటి పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఇందుకోసం శరవేగంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్' కు హబ్‌గా తెలంగాణను మార్చేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.



మిగతా 2 లో



## మయన్మార్‌లో కుంభవృష్టి

అగ్నికి ఆజ్యం పోసినట్టు..

3500 దాటిన

భూకంప మరణాలు

మయన్మార్ భూకంప ప్రాంతంలో మృత్యుఘోష కొనసాగుతోంది. మార్చి 28న మధ్యాహ్నం అక్కడ సంభవించిన భారీ భూకంప ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతూనే ఉంది. తాజా సమాచారం ప్రకారం ఇప్పటిదాకా ఆ భూ విలయంలో మరణించిన వారి సంఖ్య 3,500 దాటింది. మరో 4,850 మంది గాయాలతో చికిత్స పొందుతున్నారు. ఇంకో 220 మంది ఆచూకీ తెలియాల్సి ఉంది.గత నెల 28న మధ్యాహ్నం నిమిషాల వ్యవధిలోనే 7.7, 6.3 తీవ్రతతో భూమి కంపించింది.

మిగతా 2 లో




## హెచ్‌సియూ విద్యార్థులపై కేసుల ఉపసంహారణ

- ఫేక్ వీడియోలతో దుష్ప్రచారం
- కంచెగచ్చిబౌలి భూములపై హైకోర్టులో పిటిషన్
- పోలీసులను ఆదేశించిన డిప్యూటి సిఎం భట్టి
- టీచర్స్ అసోసియేష్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో మంత్రుల భేటీ

హైదరాబాద్,ఏప్రిల్ 7(తెలంగాణ వీణ):

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కృత్రిమమేధ సాయంతో నకిలీ వీడియోలు సృష్టించి ప్రచారం చేశారని పిటిషన్‌లో పేర్కొంది. ప్రభుత్వం తరపున సుప్రీంకోర్టు న్యాయవాది మేనక గురుస్వామి వాదనలు వినిపించారు. మొత్తం 400 ఎకరాలకు సంబంధించిన నకిలీ వీడియోలు, ఆడియో క్లిప్పింగ్స్ తయారు చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. భూమిని చదును చేసే క్రమంలో బుల్డోజర్లను చూసి జింకలు, నెమళ్లు పారిపోతున్నట్లు నకిలీ వీడియోలు సృష్టించారని పిటిషన్‌లో పేర్కొంది. నకిలీ వీడియోలు సృష్టించిన వారిపై తగిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని ప్రభుత్వం న్యాయస్థానాన్ని కోరింది.




## మార్కెట్లో మండే మంటలు

## పది సెకన్లలో 19 లక్షల కోట్ల సంపద ఆవిరి..!



భారీగా నష్టపోయిన సూచీలు- సెన్సెక్స్ 3వేలు...-నిఫ్టీ వేయికి పైగా పాయింట్ల పతనం

2 లో



## స్టాక్ మార్కెట్ పెట్టుబడులు అనుకూలం కావు

మార్కెట్ల కుదేలుపై రాహుల్ వ్యాఖ్యలు

పాట్నా,ఏప్రిల్ 7(తెలంగాణ వీణ):

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలను ప్రకటించిన తర్వాత స్టాక్ మార్కెట్ల పతనంపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో కాంగ్రెస్ పక్షనేత రాహుల్ గాంధీ స్పందించారు. స్టాక్ మార్కెట్లో అపరిమిత డబ్బు సంపాదిస్తున్నప్పటికీ, అందరికీ దాని ప్రయోజనం లభించదని ఆయన పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు స్టాక్ మార్కెట్‌లో పతనానికి దారితీశారు. ఇక్కడి ప్రజలలో ఒక శాతం కంటే తక్కువ మంది స్టాక్ మార్కెట్లో తమ డబ్బును పెట్టుబడి పెట్టారు. అంటే స్టాక్ మార్కెట్ మీకు అనువైన స్థలం కాదు. దానిలో అపరిమిత డబ్బు సంపాదిస్తారు. కానీ మీరు దాని ప్రయోజనం పొందలేరు ఏప్రిల్ 2న, అధ్యక్షుడు ట్రంప్ స్నేహపూర్వక దేశాలు సహా అమెరికాకు వచ్చే దాదాపు అన్ని దిగుమతులపై రెసిప్రోకల్ టారిఫ్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో మన వస్తువులపై 26 శాతం పన్ను కూడా ఉంది. ఈ చర్య ఇవాళ సోమవారం ప్రపంచవ్యాప్తంగా పెద్ద ఎత్తున షేర్ల అమ్మకాలకు దారితీసింది. భారతదేశ బెంచ్‌మార్క్ సెన్సెక్స్ సూచీ ఇంట్రాడే ట్రేడ్‌లో దాదాపు 4,000 పాయింట్లు- పడిపోయింది.



## సిఎం రేవంత్‌తో సింగపూర్ కాన్సుల్ జనరల్ భేటీ

హైదరాబాద్,ఏప్రిల్ 7(తెలంగాణ వీణ):

జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చెన్నైలోని సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్ మర్యాదపూర్వకంగా కలిసారు. వీరితో పాటు ఐటి సెక్రటరీ జయేశ్రంజన్ తదితరులు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఫ్యూచర్ సిటీ, స్కిల్ వర్సిటీ తదితర అంశాలను సిఎం ప్రస్తావించారు.

## బిజెపి, బిఆర్ఎస్ రెండూ ఒక్కగూటి పక్షులే

- లక్ష ఎకరాలు డిఫారెస్ట్‌పై నోరు మెదపరేం
- పదివేల ఎకరాలు అమ్ముకుంటే ఏం చేశారు
- తెలంగాణకు రూపాయి సాయం కూడా చేయని బిజెపి
- దమ్ముంటే తెలంగాణకు సాయంపై వైట్ పేపర్ రిలీజ్ చేయండి
- కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిల తీరు దారుణం
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు



మిగతా 2 లో

హైదరాబాద్,ఏప్రిల్7(తెలంగాణ వీణ):

కేంద్ర ప్రభుత్వం తెలంగాణ తీరని అన్యాయం చేస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. 11ఏళ్లుగా ఎలాంటి సహాయసహకారాలు అందించడం లేదని అన్నారు. ఫెడరల్ వ్యవస్థను విస్మరించి తెలంగాణ పట్ల సవతితల్లి ప్రేమను చూపిస్తోందని అన్నారు. పదేళ్ల పాలనలో భారాస వేల ఎకరాలు అమ్ముకుంది. అప్పుడు ఎందుకు మాట్లాడలేదని అన్నారు. గత ప్రభుత్వ లక్ష ఎకరాలు డీఫారెస్ట్ చేస్తే ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. సోమవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో 20వేల ఎకరాల ప్రభుత్వ భూములు కరిగి పోతే కిషన్ రెడ్డి ఎందుకు మాట్లాడలేదన్నారు. 10వేల ఎకరాల భూములను కేసీఆర్, కేటీఆర్‌లు అమ్ముకుంటే కిషన్ రెడ్డి ఏమి చేసిందని అన్నారు.

Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## రాజ్యాంగ పరిధిలో వక్ఫ్ చట్టం !

రాజ్యాంగ ప్రతిని చేతబట్టి..ఎన్నికల్లో ప్రచారంలో పాల్గొన్నప్రతిచోటా.. రాజ్యాంగానికి బిజెపి తూట్లు పొడుస్తోందంటూ వ్యాఖ్యానించిన కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ....వక్ఫ్ చట్టంలో రాజ్యాంగ ఉల్లంఘనలపై మాత్రం ఎక్కడా మాట్లాడలేదు. సరికాదా ఇది రాజ్యాంగ వ్యతిరక చర్య అంటూ వక్ఫ్ బిల్లుపై సోనియా పరివారం మాట్లారు. నిజంగా పాత వక్ఫ్ చట్టం ప్రకారం రాజ్యాంగ చర్యలు లేవు. వారు తీసుకున్న నిర్ణయా లను ప్రశ్నించలేం. అందుకే ఇంతకాలం ఇష్టారాజ్యంగా వక్ఫ్ రాజ్యాంగం నడిచింది. ముస్లింల అభివృద్ధిని విస్మరించారు. అందుకే దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో వక్ఫ్ చట్టానికి అనుకూలంగా ముస్లింలే ప్రదర్శనలు నిర్వహించారు. మోడీ చర్యలను సమర్థించారు. పార్లమెంటులో సైతం ఓవైసీ తప్ప పలువురు ముస్లిం ప్రజాప్రతినిధులు బిల్లును సమర్థించారు. ఈ క్రమంలో వివిధ దేశాల్లో ఉన్న చట్టాలను పరిశీలించి, వక్ఫ్ చట్టంలో మార్పులను, అదికూడా రాజ్యాంగానికి లోబడి తీసుకుని రావడం ఆహ్వానించదగ్గ విషయం. దీనిని దేశం యావత్తూ ఆమోదించినా, ముస్లిం పెద్దలు అంగీకరించినా,ఓటు బ్యాంక్ రాజకీయాలకు అలవాటు పడిన కాంగ్రెస్ స్కంధావారం మాత్రం తప్పుడపుతూనే ఉంది. చట్టసభలు చట్టాలను చేయవచ్చు, చేయక పోవచ్చు.. కాలానుగుణంగా అవసరాల బట్టి చట్టాలను సవరించవచ్చు. అయితే ఆ పని చేసేటప్పుడు చట్టసభ సభ్యులు అవసరాలు గుర్తించి చర్యలు తీసుకోవాలి. ఇలా రాజ్యాంగాన్ని మనం పలుమార్లు సవరించుకున్నాం. విభజన ఎజెండా అంటూ కాంగ్రెస్, ఓవైసీ తదితరులు చేస్తున్న వాదనలో పసలేదు. ఇందులో ఎదురయ్యే అభ్యంతరాలను భవిష్య దృక్పథంతో పరిష్కరించే సూత్రం అవలంబించడం ద్వారా మోడీ ప్రభుత్వం దార్శనికతను ప్రదర్శించింది. ఇంకా కఠిన నిర్ణయాలు ఉండాలని మహారాష్ట్రకు చెందిన ఓ హిళా ఎంపి డిమాండ్ చేయడం గమనించాలి. అనేక వైవిధ్యాలు కలిగిన భారత్ వంటి దేశంలో సమాజానికి మేలు చేసే విధానాలు అవలంబించడం మంచిది. అయితే దురదృష్టవశాత్తు ఇంతకాలం ఇలాంటి విపరీత పరిణామాలను కాంగ్రెస్ అవలంబించింది. కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం చట్టాలను కూడా తమకు అనుకూలంగా మార్చుకున్న తీరును ఎండగట్టాల్సిందే. దేశవ్యాప్తంగా విస్తృత చర్చతోపాటు అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదాలకు దారితీసిన వక్ఫ్ సవరణ బిల్లు 2025 ఎట్టకేలకు పార్లమెంట్ ఆమోదం పొందిన తీరు దార్శనికతను చూపింది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణ అనగా, ఇస్లాం మతం ప్రకారం మతపరమైన లేదా దాతృత్వ కార్యాల కోసం శాశ్వతంగా అంకితమిచ్చిన ఆస్తుల నిర్వహణ, వాటిని దుర్వినియోగం కాకుండా పరిరక్షించడం, ఆయా ఆస్తులను మతపరమైన లేదా దాతృత్వ ప్రయోజనాలకు వినియోగించడం తదితర అజమాయిషీకి సంబంధించిన చట్టం 1995లో తీసుకురావడమైంది. ఇది పూర్తిగా శాశ్వతంగా మతపరమైన ప్రయోజనాల కోసమే ఉద్దేశించబడిందని చెప్పినా తదనంతరం దాని ఫలితాలు పరిశీలిస్తే కొందరికి ఆస్తులు కూడబెట్టేదిగా మారింది. అయితే ఈ చట్టం ఇస్లాం మత విశ్వాసాలను మించిపోయి న్యాయరహిత వక్ఫ్‌బోర్డులుగా మార్చివేసిందన్న ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా ముస్లింలు మాత్రమే వక్ఫ్‌బోర్డు పాలక వర్గాల్లో సభ్యులుగా ఉంటారు. ఈ చట్టంలోని సెక్షన్ 40 ప్రకారం ఎక్కడైనా ఏదైనా ఆస్తి వక్ఫ్ ఆస్తి అని నమ్మకం కలిగితే ఆ సమాచారాన్ని సేకరించే అధికారం వక్ఫ్‌బోర్డులకు ఉంటుంది.ఆపై నిర్ణయించే అధికారం కూడా ఉంటుంది. అంతేకాదు ఈ నిర్ణయాలను అమలు చేయాలని సంబంధిత జిల్లా మెజిస్ట్రేట్‌లను ఆదేశించే అధికారం కూడా ఈ బోర్డులకు ఉంటుంది. ఈ అధికారాలు బోర్డులు ఫిర్యాదు దారులుగా, దర్యాప్తు సంస్థలుగా, న్యాయ వ్యవస్థలుగా తయారు చేసింది. ఇది భారతీయ న్యాయ వ్యవస్థ నిబంధనలకు, ఆచరణలకు విరుద్ధంగా ఉంది. ఈ ప్రత్యేక అపరిమిత అధికారాలు దేశంలో అధిక శాతం మంది ప్రజలకు,ముస్లింలకు, ముస్లిమేతరులకు కూడా ఆందోళన కలిగించేదిగా తయారయ్యింది. తప్పనిసరి గా దీన్ని మార్చవలసిన అవసరం ఉందని గ్రహించిన ప్రభుత్వం కొత్త సవరణ బిల్లును తీసుకుని రావాల్సి వచ్చింది. ఇదేదోఆషామాషీగా చేయలేదు. జెపిసిని నియించారు. సవరనలను స్వాగతించారు. పార్లమెంటు లో సుదీర్ఘ చర్చ తరవాత చట్టంగా మార్చారు. ఇప్పుడు కొత్తగా వచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు పాత చట్టంలోని సెక్షన్ 40ను పూర్తిగా రద్దు చేసింది. ఇప్పుడు కొత్ చట్టం ప్రకారం ఏదైనా ఆస్తి వక్ఫ్‌ఆస్తి అనుకుంటే ప్రభుత్వ ఉన్నతాధికారి ముందు నిరూపించవలసి వస్తుంది. ఇంతకాలం అనేక చోట్ల ఇది వక్ఫ్ ఆస్తి అని ఆస్తులను గుంజుకున్న ఉదాహరణలు కోకొల్లలు. తమిళనాడులో ఇప్పుడు ఓ కేసులో కొంత భూమికి వక్ఫ్ నుంచి విముక్తి కలిగింది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డుల వ్యవస్థల విషయంలో అపరిష్కృత విధానాలు కొత్త బిల్లులో చోటుచేసుకున్నాయి. ఇదివరకు చట్టంలో ఈ బోర్డుల్లో ముస్లింలే సభ్యులుగా ఉండేవారు. ఇస్లామిక్ మత విశ్వాసం ప్రకారం అంకితమైన ఆస్తులను పర్యవేక్షించేవారు. ఇప్పుడు కొత్త బిల్లు ప్రకారం ఈ బోర్డుల్లో ముస్లిమేతరులకు కూడా సభ్యులుగా చోటు కల్పించే వీలుంది. దీనివల్ల బోర్డులు మరింత సమర్థవంతంగా పనిచేస్తాయని చెబుతున్నారు. ముస్లిం ప్రార్థనా స్థలాలపై హిందువుల వివాదాలు ఇప్పటికే ముసురుకుంటున్నాయి. వీటిని పరిష్కరించాల్సి ఉంది. ముస్లిం పాలకుల దాడుల వల్ల అనేక హిందూదేవాలయాలు ధ్వంసం అయ్యాయి. ఆస్తులు అన్యాక్రాంతం అయ్యాయి.వాటికి పరిష్కారం దక్కే అవకాశం కూడా వచ్చింది. ప్రతిపాదిత చట్టం ముస్లింల పట్ల వివక్షతను చూపిస్తుందని వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ ఎంపీ జావేద్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు.

మొదటి పేజీ తరువాయి

# లక్షల కోట్ల సంపద ఆవిరి..!

**ముంబై,ఏప్రిల్7(తెలంగాణ వీణ):**

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం భారీ నష్టాల్లో ముగిశాయి. మండే మంటలతో భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. ఉదయం మిశ్రమంగా మొదలయిన సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాల్లో ప్రారంభం కాగా, బ్యాంక్ నిఫ్టీ, బ్యాంకెక్స్, ఫిన్ నిఫ్టీ స్వల్ప లాభాలతో మొదలయ్యాయి. అయితే అమ్మకాల ఒత్తిడి నేపథ్యంలో నిమిషాల వ్యవధిలో మార్కెట్లు పతనం ప్రారంభమైంది. అదే కొనసాగి చివరికి భారీ స్థాయిలో ఇండెక్సులు కింద పడిపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లన్నీ నష్టాలు నమోదు చేయగా మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. మార్కెట్లు- ముగిసే వారాంతానికి సెన్సెక్స్ 930.67 పాయింట్లు-, నిఫ్టీ భారీగా 345.65 పాయింట్లు-, బ్యాంక్ నిఫ్టీ స్వల్పంగా 94.65 పాయింట్లు కోల్పోయాయి. అటు ఆసియా మార్కెట్లు కూడా నష్టాల్లో ముగిశాయి. జపాన్ నిక్కీ భారీగా 2.67 శాతం నష్టంతో ముగియగా, హాంకాంగ్ హాంగె సెంగ్ 1.55 శాతం నష్టంతో ముగిశాయి. ఈ క్రమంలోనే భారత స్టాక్ మార్కెట్లు సోమవారం భారీగా పతనమయ్యాయి. రికార్డు స్థాయిలో సెన్సెక్స్ 3వేల పాయింట్లు- పతనం కాగా.. నిఫ్టీ వెయ్యి పాయింట్లకుపైగా పతనమైంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలతో పాటు అమెరికా స్టాక్ మార్కెట్లు రికార్డు స్థాయిలో పతనమయ్యాయి. మరో వైపు ఆసియా మార్కెట్లు సైతం భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. హాంకాంగ్, చైనా మార్కెట్లు- దాదాపు 10శాతం పతనమ్యాయి. ఈ భయాలు దేశీయ మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపాయి. ఈ క్రమంలోనే సోమవారం ప్రారంభం లోనే సెన్సెక్స్ 3వేల పాయింట్లుకుపైగా పతనమైంది. నిఫ్టీ వెయ్యి పాయింట్లకుపైగా తగ్గింది.ఏప్రిల్ 4న బీఎస్ఈలో జాబితా అయిన అన్ని షేర్ల మొత్తం మార్కెట్ క్యాప్ రూ.4,03,34,886.46 కోట్లు- ఉండగా.. నేడు మార్కెట్లు ప్రారంభమైన కొద్దిసేపటికి రూ.3,83,95,173.56 కోట్లకు తగ్గింది. ప్రారంభంలోనే పెట్టుబడి దారుల మూల ధనం రూ.19,39,712.9 కోట్ల సంపద ఆవిరైంది. సెన్సెక్స్‌లో భారతి ఎయిర్టెల్ మాత్రమే గ్రీన్ జోన్‌లో ఉంది. కానీ, కేవలం ఒకశాతం కంటే తక్కువగానే పెరిగింది. మరో వైపు ఇన్ఫోసిస్, టాటా మోటార్స్ భారీ నష్టాలను చవిచూశాయి. బీఎస్ఈలో 2289 షేర్లు ట్రేడవుతున్నాయి. ఇందులో 1,029 స్టాక్‌లు బలంగా కనిపిస్తున్నా.. 1,101 నష్టాల్లో కొనసాగుతున్నాయి. 24 షేర్లు ఒక సంవత్సరం గరిష్ట స్థాయికి, 23 షేర్లు ఒక సంవత్సరం కనిష్టానికి చేరాయి. ప్రస్తుతం నిఫ్టీలో గోద్రెజ్ కన్స్యూమర్, -టె-ంట్ ఫార్మా మాత్రమే లాభాల్లో ఉండగా.. -టె-ంట్, టాటా స్టీల్, టాటా మోటార్స్, ఓఎన్‌జీసీ, హెచ్‌సీఎల్ -టె-క్, హిందాల్కో, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, జియో ఫైనాన్స్, హీరో మోటోకార్ప్, అదానీ పోర్ట్స్ భారీగా నష్టాల్లో కొనసాగుతున్నాయి.

మొదటి పేజీ తరువాయి

# బిజెపి, బిఆర్ఎస్ రెండూ ఒక్కగూటి పక్షులే

ఇప్పుడు 400 ఎకరాల గురించి మాట్లాడే బీజేపీ నాయకులు.. ఆనాడు లక్షల ఎకరాలు గత ప్రభుత్వం డి ఫారెస్ట్ చేస్తే.. కిషన్ రెడ్డి ఆనాడు ఎందుకు నోరు మేదపలేదన్నారు.నిధుల విడుదలలో చేస్తున్న అన్యాయానికి గాను కేంద్రంపై ఫైరయ్యారు. గత పదకొండేళ్లలో మోదీ సర్కారు తెలంగాణకు ఇచ్చింది సున్న అంటూ మండిపడ్డారు. ఇటీవల కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. మోదీ ప్రభుత్వం ఫెడరల్, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. డీలిమిటేషన్ జరిగితే దక్షిణాదికి తీవ్ర అన్యాయం జరుగుతుందని.. డీలిమిటేషన్ జరగకుండా ఉండేందుకు కోదండరాంతో కలసి నడుస్తామని ఆయన అన్నారు. భాజపా నేతలు తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపా 8 స్థానాల్లో గెలిస్తే.. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన నిధులు మాత్రం సున్నా.. అని విమర్శించారు. దేశంలో రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ మెట్రో తొమ్మిదో స్థానానికి పడిపోయింది. మెట్రోకు నిధులు అడిగితే ఇవ్వడం లేదు. మూసీ పునరుజ్జీవానికి నిధులు అడిగితే రూపాయి ఇవ్వలేదు. విభజన చట్టంలోని హామీల గురించి కేంద్ర మంత్రులు ఏనాడైనా మాట్లాడారా? మతతత్వ రాజకీయాలను తెలంగాణ ప్రజలు సహించరు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లను ఆమోదించేందుకు కేంద్రాన్ని ఎందుకు అడగటం లేదని అన్నారు. గుజరాత్‌లో ముస్లింలకు రిజర్వేషన్ కల్పించడం లేదా అన్నారు. తెలంగాణ ప్రాజెక్టుల గురించి భాజపా నేతలు ఒక్కసారి కూడా మాట్లాడలేదు. తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వానిది సవతితల్లి ప్రేమను బిజెపి ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. భారాస, భాజపా మధ్య ఎప్పుడూ రహస్య బంధం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేంద్ర మంత్రి బండిది అమిత్ షాకు చెప్పులు తొడిగిన చరిత్ర.. 11ఏండ్లు తెలంగాణకు ఏమి తెచ్చారో కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు వైట్ పేపర్ రిలీజ్ చేయండి.. చర్చకు సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు. మోడీ, అమిత్ షాలు ఆర్డర్ వేస్తేనే కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు పని చేస్తారు. కిషన్ రెడ్డి ఒక్క చాన్స్ కావాలని ప్రాధేయపడుతుండు.. తెలంగాణకు ఏమి ఎలగబెట్టారని ఒక్క చాన్స్ అని అడుగుతున్నారు.. మూడుసార్లు మోడీని ప్రధానిని చేస్తే రాష్ట్రానికి ఏమి ఎలగబెట్టారు.. తెలంగాణ ప్రజలు కిషన్ రెడ్డికి ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా అవకాశం ఇస్తే ఏమి చేశారు. మూడోసారి కూడా మతం పేరున ఓట్లు అడిగి అధికారంలోకి వచ్చారు.. మెట్రో కోసం ఒక్క రూపాయి తెచ్చిన పాపాన పోలేదన్నారు. మూసి ప్రక్షాళన జరిగి హైదరాబాద్ ప్రజలు బాగుపడటం కిషన్ రెడ్డికి నచ్చదు.. మతతత్వ రాజకీయాలు తెలంగాణ ప్రజలకు నచ్చదు.. అందుకే మీకు ప్రజలు చాన్స్ ఇవ్వరు.. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం కల్ల.. విభజన హామీలు కిషన్ రెడ్డికి, బండి సంజయ్ కి పట్టదు ..అయినా కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు పగటి కలలు కంటున్నారు.. కేంద్రం తెలంగాణపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న కూడా పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పని చేస్తోందని మండిపడ్డారు. కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపించినా ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నం.. పేద వాళ్లకు సన్న బియ్యం ఇస్తున్నం.. మీరు.. మీ బీజేపీ తెలంగాణాకీ ఏం చేసిందో... వైట్ పేపర్ రిలీజ్ చేయాలి.. ఏఐసీసీ నడుపుతుందని మాట్లాడుతున్నారు.. అమిత్‌షా, మోదీ పర్మిషన్ లేనిదే బ్రేక్ ఫాస్ట్ కూడా చేయరు.. అమిత్ షా మోదీ చెప్పులు మోయలేదా.. సన్నబియ్యం మేమే ఇస్తున్నాం అని బీజేపీ నాయకులు చెప్తున్నారు.. సన్న బియ్యం కార్యక్రమం బీజేపీ పాలిత అన్నీ రాష్ట్రాల్లో అమలు చేయండి.. బీజేపీకి వితండవాదం అలవాటైందని మహేష్ కుమార్ గౌడ్ విరుచుకుపడ్డారు.

మొదటి పేజీ తరువాయి

# కేసుల ఉపసంహరణ

పిటిషన్‌పై ఏప్రిల్ 24న వాదనలు వింటామని హైకోర్టు వెల్లడించింది. ఇదిలావుంటే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పోలీసులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో హెచ్‌సీయూ టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో, సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటితో చర్చించిన అనంతరం భట్టి ఈ నిర్ణయం తీసుకున్నారు. జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ అధికారులకు తగు సూచనలు చేయాల్సిందిగా న్యాయశాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. కొన్ని రోజులుగా కంచ గచ్చిబౌలి భూ వివాదంపై విమర్శలు చెలరేగుతున్న తరుణంలో తెలంగాణ సచివాలయంలో కీలక సమావేశం జరిగింది. మంత్రుల కమిటీతో ఉపాధ్యాయ సంఘం, పౌర సమాజ ప్రతినిధులు భేటీ అయ్యారు. మంత్రుల కమిటీలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, మీనాక్షి నటరాజన్ , వంశీ చంద్ రెడ్డి ఉన్నారు. క్యాంపస్‌లో పోలీసుల ఉపసంహరణ, నిషేధాజ్ఞల తొలగింపు చేయాలని ఈ సందర్భంగా ప్రతినిధుల సంఘం డిమాండ్ చేశారు. నిరసనలకు సంబంధించి పెట్టిన కేసులు ఉపసంహరించాలని, కస్టడీలో ఉన్న విద్యార్థులను విడుదల చేయాలని పౌర సంఘాలు డిమాండ్ చేశాయి. 400 ఎకరాల్లో నష్టం అంచనా, జీవవైవిధ్య సర్వేకు అనుమతి కోరుతూ విజ్ఞప్తి చేశారు. అయితే, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం భూమిలో పోలీసుల బందోబస్తు కొనసాగుతుందని ఈ సందర్భంగా ప్రతినిధులకు మంత్రుల బృందం తెలిపింది. క్యాంపస్ నుంచి పోలీస్‌లను వెనక్కు తీసుకునే ప్రక్రియపై యూనివర్సిటీతో సంప్రదింపులు జరుపుతామని చెప్పారు. విద్యార్థుల కేసుల విషయం సానుభూతితో సమీక్షిస్తామని మంత్రులు బృందం హామీ ఇచ్చారు. అయితే, కోర్టు ఆదేశాల కారణంగా సర్వేకు అనుమతి ఇవ్వలేమని తేల్చి చెప్పారు. పరిస్థితులు అనుకూలిస్తే క్యాంపస్ సందర్శనకు సిద్ధమని మంత్రుల కమిటీ- ప్రతినిధుల బృందానికి తెలియచేసింది. సచివాలయంలో సమావేశం అనంతరం ఈ మేరకు కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. విద్యార్థులపై కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని, దీంతో పాటు జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులపై కేసుల వాపసుకు ఆదేశాలిచ్చారు.

మొదటి పేజీ తరువాయి

# మయన్మార్‌లో కుంభవృష్టి

ఈ ప్రకంపనలకు రోడ్లు, వంతెనలు, ఇళ్లు దెబ్బతిన్నాయి. అనేక భవనాలు నేలమట్టమయ్యాయి. ప్రభావిత ప్రాంతాల్లో పలు దేశాల రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. మరోవైపు ప్రస్తుత విపత్తు కారణంగా మృతుల సంఖ్య 10 వేలు దాటే అవకాశం ఉందని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే అంచనా వేసింది.అయితే ఈ భూ విలయానికి ఇప్పుడు వర్షం తోడైంది. భూకంప ప్రభావిత ప్రాంతాల్లో కుంభవృష్టి కురుస్తోంది. బలమైన ఈదురుగాలులు వీస్తున్నాయి. దాంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. రెస్క్యూ టీమ్స్ కోసం ఏర్పాటు శిబిరాల టెంట్‌లు గాలులకు కొట్టుకుపోతున్నాయి. వారికి సంబంధించిన సామాగ్రి పూర్తిగా తడిసిపోయింది. ఒకవైపు శిథిలాల కింద మృతదేహాలు, మరోవైపు భారీ వర్షాలు కురుస్తుండటంతో కలరా లాంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

మొదటి పేజీ తరువాయి

# సింగపూర్‌తో కలసి పనిచేస్తాం

ఈక్రమంలో తెలంగాణ నుంచి రెండు లక్షల మంది ఏఐ ఇం[illegible] తయారు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కాన్సులేట్ జనరల్ ఆఫ్ సింగపూర్ ఎడ్గర్ పాంగ్ నేతృత్వంలో ఆ దేశ ప్రతినిధుల బృందం సోమవారం సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసింది. 'ఎమర్జింగ్ టెక్నాలజీస్' కు హబ్‌గా తెలంగాణను మార్చేందుకు తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా శ్రీధర్ బాబు వారికి వివరించారు. ఈ రంగంలో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తెలంగాణ యువతను తీర్చిదిద్దుతామని అన్నారు. టెక్నాలజీ, స్కిల్ డెవలప్‌మెంట్, ఇతర అంశాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నెలకొల్పుతున్న ఫ్యూచర్ సిటీ, యంగ్‌ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ గురించి వివరించారు. ఫ్యూచర్ సిటీలో భాగస్వామ్యమయ్యేందుకు అనేక అంతర్జాతీయ సంస్థలు ముందుకొచ్చాయని అన్నారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ హబ్‌గా హైదరాబాద్ మారుతుంది. ఏడాది వ్యవధిలోనే ఐటీ-, హాస్పిటాలిటీ-, ఇతర రంగాలకు చెందిన 70 జీసీసీలు ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం అని ఈ సందర్భంగా వారికి వివరించారు. పరిశ్రమల ఏర్పాటును ఒక్క హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా.. వరంగల్, కరీంనగర్ లాంటి నగరాలకు విస్తరించేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నాం అని శ్రీధర్‌బాబు వివరించారు.

# ఉప్పల్ పరిధిలో చైన్ స్నాచింగ్

**హైదరాబాద్,ఏప్రిల్ 7(తెలంగాణ వీణ):**

ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్ ఘటన చోటుచేసుకుంది. ఉప్పల్లోని విజయపురి కాలనీలో నివాసముంటున్న విజయలక్ష్మి అనే మహిళ సరస్వతి కాలనీలో ఉదయం 7.30 గంటల ప్రాంతంలో పాలు అమ్ముతుంది. బైక్ పై గుర్తుతెలియని వ్యక్తి వచ్చి పాలు కొనుక్కునేలా నటించి మెడలో ఉన్న మూడు తులాల చైన్ లాక్కొని వెళ్ళాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థానానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చైన్ స్నాచర్ చైన్ దొంగిలించే క్రమంలో మహిళకు ముఖానికి స్వల్ప గాయాలయ్యాయి.

# మహిళలపై లైంగిక వేధింపులు సర్వసాధారణం

## హోంమంత్రి పరమేశ్వర వివాదాస్పద వ్యాఖ్యలు

**బెంగళూరు,ఏప్రిల్ 7(తెలంగాణ వీణ):**

కర్ణాటక హోం మంత్రి జి. పరమేశ్వర మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. సోమవారం మీడియాతో మాట్లాడిన ఆయన బెంగళూరు లాంటి పెద్ద నగరంలో వీధిలో ఒక మహిళపై లైంగిక వేధింపులకు గురి కావడం లాంటి ఘటనలు తరచుగా జరుగుతాయని పేర్కొన్నారు. అయితే, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని నేను ప్రతిరోజు పోలీసులకు చెబుతునే ఉంటా.. ఇటీవల జరిగిన ఓ ఘటనపై నేటి ఉదయం కమిషనర్‌తో చర్చించాను.. ఇక్కడ కొన్ని సంఘటనలు జరిగినప్పుడు ప్రజల దృష్టి వాటి మీదకి మళ్లుతుందన్నారు. కానీ, పోలీసులు 24గంటలు పని చేస్తున్నారు..లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం

**తెలంగాణ వీణ/నాచారం:**

భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నాచారం డివిజన్ పండిట్ దీన్ దయాళ్ శక్తి కేంద్రం ఇంచార్జ్ పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ పతకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ చంద్రమౌళి, రాజిరెడ్డి, యోగేశ్వర్ రెడ్డి,అన్వార్ భాయ్,గంధమల్ల గోపి,వేణుగోపాల్ రెడ్డి, మోర నర్సింహా రెడ్డి, క్రాంతి కుమార్, సురేష్, కృష్ణ, అల్లాం భాయ్ మంజులవాణి మరియు ఇతర నాయకులు కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.





# భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 6 :**

భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అనుక్షణం కృషి చేస్తుందని ఉమ్మడి మండల మాజీ వైస్ ఎంపీపీ బిజెపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు వంగరి హృదయ కుమార్ అన్నారు. భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆదివారం అలియాబాద్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఒబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు అల్లం శ్రీనివాస్, కిషన్ మోర్చా జిల్లా మాజీ కార్యవర్గ సభ్యులు మల్యాల మహేష్, బిజెపి చేనేత సెల్ కో కన్వీనర్ నారా నిరంజన్, బాబు, ఓ బి సి మోర్చా మండలం మాజీ అధ్యక్షులు కొంగ బాలకృష్ణ, బిజెపి సీనియర్ నాయకులు తుమ్మ వివేకానంద, గౌరారం రమేష్, గట్టు హరిశంకర్, ఇప్ప బ్రహ్మానందరెడ్డి, ఎలా రమేష్, కందుల శ్రీనివాస్, చిర్ల సంజీవ, ఎనమైన కృష్ణ, సిహెచ్ వెంకటేష్, బాయ్ కాడి శివ, వల్లపు రాంబాబు, పెద్దబాల శ్రీకాంత్, యాట కేశవ్, బూత్ అధ్యక్షులు చిటికుల సత్యం, మంచినీళ్ల రాకేష్, ఏనమైన సంతోష్ కుమార్, మేడ బోయిన యాదగిరి, మంత్రి సునీల్ ఎలా బాబు రాజ్ బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# కనుల పండుగగా ఘనంగా సీతారామ కళ్యాణ మహోత్సవం

**తెలంగాణ వీణ/ చేగుంట**

చేగుంట మండల కేంద్రంలోని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం వేద పండితులు రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో అయిత చంద్రమౌళి అయిత పరంజ్యోతి కుటుంబ సభ్యులు కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించి ఈ సందర్భంగా సీతారాముల వారి కళ్యాణం తో పాటు ఓడిబియ్యం హోమము నిర్వహించి వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అయిత వెంకటలక్ష్మి రఘురాములు, తుమ్మ లక్ష్మణ్, ముత్యాలు,నరేష్, పూర్ణచందర్, మహేష్,కట్ట సీను,వంజరి శీను, దివాకర్ సుధాకర్, మ్యాకల రవి, మేకల శ్రీను, రాజు, మహేష్ సురేష్ స్టాలిన్ నర్సింలు, వడ్ల నవీన్, వెంకటి, సోమ వె%శీ%కటి, సోమ సత్యనారాయణ, నర్సింలు, నల్ల పోచయ్య, నరసింహులు, రాములు, ప్రవీణ్, నంగునూరు శీను,తదితరులు పాల్గొన్నారు





# 273 కిలోల ఎండు గంజాయి పట్టివేత

## ప్రెస్ మీట్ లో వివరాలు వెల్లడించిన డీసీపీ కోటిరెడ్డి





**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 6 :**

ఒరిస్సా నుంచి హర్యానాకు తరలిస్తున్న భారీ మొత్తంలో గంజాయిని ఎస్వోటీ, శామీర్‌పేట పోలీసులు పట్టకున్నారు. దాదాపు 273 కిలోల డ్రై గంజాయితో పాటు ముగ్గురు ముఠా సభ్యులను అందుపులోకి తీసుకున్నారు. ముఠాకు చెందిన మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. శామీర్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఆదివారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో డీసీపీ తెలిపిన కథనం ప్రకారం వివరాలు.... పంజాబ్‌కు చెందిన నగరంలోని బోయిన్‌పల్లిలో నివాసం ఉంటు పర్దీప్‌కుమార్ అలియాస్ అజయ్‌శర్మ వృత్తి రిత్యా తన బొలోరో వాహనంతో బోయిన్‌పల్లిలో నివాసం ఉండే హర్యానాకు చెందిన సన్నీ డ్రైవర్‌గా, బోయిన్‌పల్లిలో నివాసం ఉండే హర్యానాకు చెందిన మనీష్‌కుమార్ హెల్పర్‌గా ప్యాకర్స్ అండ్ మూవర్స్‌గా పని చేస్తున్నారు. ప్రవృత్తిగా గంజాయి అమ్మకం, రవాణ వంటి మాదకద్రవ్యాల్లో ముఠా సభ్యులుగా పని చేస్తున్నారు. కాగా పర్దీప్‌కుమార్ హర్యానాకు చెందిన (గతంలో %చీజదీ% కేసులో శిక్ష పడిన వ్యక్తి) సాహిల్‌తో కలిసి ఒరిస్సా నుంచి హర్యానాకు పెద్దమొత్తంలో తరలించేందుకు ఒరిస్సాకు చెందిన సప్లయర్ సుభాష్ బిస్వాస్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారు. మార్చి 31న కొనుగోలు చేసిన గంజాయిని ప్యాకర్స్ అండ్ మూవర్స్‌గా పని చేస్తున్న ముసుగులో ఎండు గంజాయిని తరలించేందుకు పథకం పన్నారు. అనుకున్నది అనుకున్నది అనుకున్నట్లు ఒరిస్సా నుంచి హర్యానాకు తెలంగాణ మీదుగా ఎండు గంజాయిని తరలిచేందుకు కాలిచేస్తున్న ఇంటి సామాన్లు మార్చుతున్నట్లు కొంత ఇంటి సామాగ్రితో కలిసి డ్రై గంజాయిని బాక్సుల్లో ప్యాక్ చేశారు. టీజీ08టీ2653 నెంబర్ గల బొలోరో వాహనంలో ఒరిస్సా నుండి హర్యానాకు గత ఆరు రోజులుగా రోడ్డు మార్గాన్ని మార్చుతు వెళ్తున్న వీరు పోలీసులకు దొరకకుండా ఉండేందుకు పోలీసుల ట్రాకింగ్‌కి దొరకాకుండా ఉండేందుకు కమ్యూనికేషన్ కోసం జియో డాంగిల్ ద్వారా వాట్సాప్ మాత్రమే ఉపయోగించారు. హైదరాబాద్ మీదుగా వెళ్ళున్న ఈ ముఠాను పక్కా సమాచారంతో బాలానగర్ ఎస్వోటీ, శామీర్‌పేట పోలీసులు ఆదివారం తెల్లవారు జామున శామీర్‌పేట ఓఆర్ఆర్ వద్ద వాహనాన్ని పట్టుకుని తనిఖీ చేశారు. మొత్తం 1 కోటి 1 లక్షల విలువ చేసే దాదాపు 273 కిలోల ఎండు గంజాయి(రూ.95 లక్షల విలువ), బోలోరో వాహనం(రూ.5 లక్షల విలువ), 7 సెల్ ఫోన్లు, ఒక జియో డాంగిల్(రూ.70 వేల విలువ)తో పాటు తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అందుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రెస్‌మీట్‌లో ఎస్వోటీ శ్రీనివాస్, సైబరాబాద్ ఎస్వోటీ అడిషనల్ డీసీపీ పి. విశ్వ ప్రసాద్, ఏసీపీ రాములు, సీఐలు ఎస్. శ్రీనాథ్, శివకుమార్, డీఐ గంగాధర్, ఎస్ఐలు ధశరత్, హారిక, పరశు రామ్, సిబ్బంది పాల్గొన్నారు.

# తార్నాక గోకుల్ నగర్ లో కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణ మ హోత్సవం.

## పాల్గొన్న మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి దంపతులు..





**తెలంగాణ వీణ/తార్నాక:**

తార్నాక గోకుల్ నగర్ లో కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణ మహోత్సవం వేడుకలను నిర్వహించారు. శ్రీ రామ నవమి పురస్కరించుకొని మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి దంపతులు కొట్టం భూపాల్ రెడ్డి దంపతులు సీతారాముల కళ్యాణ వేడుకలను ఘనంగా జరిపించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. దీని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన మహా ప్రసాదం( అన్నదాన) కార్యక్రమంలో తార్నాక వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక కమిటీ సభ్యులు గోకుల్ నగర్ సొసైటీ రాజేంద్ర మంత్రం శ్రీధర్ రెడ్డి ధర్మ వేదం లక్ష్మీ నారాయణ శివ రెడ్డి వాసు శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా సీతారాముల కళ్యాణోత్సవాలు





**తెలంగాణ వీణ/తార్నాక:**

శ్రీరామ నవమి వేడుకలను తార్నాక డివిజన్ ప్రజలందరూ ఆదివారం అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. తార్నాక, లాలాపేట, శాంతినగర్లోని సీతారాముల దేవాలయంలో సీతారాముల కళ్యాణోత్స వాలు కన్నుల పండువగా జరిగాయి. అనంతరం మహా ప్రసాదాల (అన్నదానం) కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

ఈ వేడుకల్లో భాగంగా డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతశోభన్రెడ్డి లాలాపేట లోని సీతారామాంజనేయ భజన సమాజం లో నిర్వహించిన సీతారాముల కళ్యాణోత్స వంలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశారు. తీర్థప్రసాదాలను స్వీకరించారు. మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామ చందర్రావు శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్నారు. సీతారాములను దర్శించు కున్నారు. ఈ కార్యక్రమంలో సీతా రామాంజనేయ భజన సమాజం అధ్యక్షులు పోచయ్యయాదవ్, ప్రకాష్, ప్రమోద్, సాయినాధ్. కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

హైదరాబాద్

# భక్తి శ్రద్ధలతో సీతారాముల కళ్యాణం





**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 6 :**

ఉమ్మడి శామీర్ పేట్ మండల వ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలు అంబరానంటాయి. శ్రీరామనవమి నాడు ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో సీతారాముల కళ్యాణాన్ని భక్తులు ఘనంగా జరుపుకుంటారు. ఆ శ్రీరాముడి ఆశీస్సులు పొందడానికి భక్తులు వారి వారి ఆచారం పద్ధతిలో ప్రత్యేకంగా పూజించుకుంటారు. గ్రామాల్లోని పలు వీధుల్లో ఊరేగింపులు, బ్రహ్మోత్సవాలు చేస్తారు. ఆదివారం ఉమ్మడి శామీర్ పేట్ మండలం లోని తూంకుంట మున్సిపాలిటీ తో పాటు శామీర్ మండలం, మూడుచింతలపల్లి మండలంలోని గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శామీర్ పేట్ మండల కేంద్రంలోని వీర భద్ర స్వామి ఆలయం, శ్రీ భావాన్ని రామలింగేశ్వర స్వామి ఆలయం, సీతారామ ఆలయం తో పాటు, అలియాబాద్ గ్రామంలోని రామచంద్రస్వామి దేవాలయం, దేవరయాంజాల్ లోని శ్రీ సీత రామ స్వామి దేవాలయం, లక్ష్మాపూర్ లోని శ్రీ రామభద్ర క్షేత్రం, ఉద్దెమర్రి శ్రీ అక్కన్న మాదన్న విష్ణు శివాలయం, తూంకుంట లోని శివాలయం, పోతాయిపల్లి లోని శ్రీ రామ భద్ర క్షేత్రం, మూడుచింతలపల్లి లోని హరిహర దేవాలయం, కేశవరం లోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవాలయం, ఉమా మహేశ్వర స్వామి దేవాలయం లో సీత రాముల కళ్యాణ మహోత్సవం జరిగింది. తూంకుంట శివాలయంలో నిర్వహించిన శ్రీరాముల కళ్యాణం లో మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా శామీర్ పేట్ మండల కేంద్రంలోని శ్రీ వీర భద్ర స్వామి ఆలయం లో నిర్వహించిన శ్రీరాముల కళ్యాణం మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ చామకూర మహేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. లక్ష్మాపూర్ గ్రామంలోని శ్రీ రామభద్ర క్షేత్రంలో నిర్వహించిన కళ్యాణం లో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆలయాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కన్నుల పండువగా సీతారాముల కళ్యాణోత్సవాలు

**తెలంగాణ వీణ/తార్నాక:**

శ్రీరామ నవమి వేడుకలను తార్నాక డివిజన్ ప్రజలందరూ ఆదివారం అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపు కున్నారు. లాలాపేట, శాంతి నగర్లోని సీతారాముల దేవాల యంలో సీతారాముల కళ్యా ణోత్సవాలు కన్నుల పండు వగా జరిగాయి. అనంతరం మహా ప్రసాదాల (అన్నదానం) కార్య క్రమాలను ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో విజయ, శైలజ, మహా లక్ష్మి, పద్మ, తదితరులు పాల్గొ న్నారు.







## తార్నాక శ్రీ సాయిబాబా దేవాలయం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ వేడుక

**తెలంగాణ వీణ, హైదరాబాద్**

తార్నాక లోని శ్రీ సాయిబాబా టెంపుల్ ఆధ్వర్యంలో ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు.శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకొని పలు దేవాలయలలో ఆదివారం సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఎంతో వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణం సందర్భంగా ఆలయాలను శోభాయ సుందరంగా అలంకరించారు.ఉదయం నుండే భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఆలయాలకు చేరుకొని,ఆనందోత్సాహాలతో కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. సాయిబాబా ఆలయ నిర్వహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. వందలాదిమందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆకుల నాగభూషణం, పి.బాలరాజ్, ఎస్. ఇంద్రసేనారెడ్డి,ఆకుల శ్రీనివాస్, టి.వెంకట్, ప్రభాకర్ రెడ్డి, జయప్రకాష్, డాక్టర్ విట్టల్, సత్యనారాయణ తో పాటు ఆయా ఆలయాల కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## శాంతి గార్డెన్స్ లో ఘనంగా సీతారాముల కళ్యాణం

**తెలంగాణ వీణ/నాచారం:**

శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం నాచారం శాంతి గార్డెన్స్ ఈ- బ్లాక్ లో అంగరంగ వైభవంగా నిర్వ హించారు. వేకువజాము నుండి సీతారాముల కళ్యాణ మహోత్స వం సందడి మొదలైంది. సీతారాముల విగ్రహాలను ఊరేగించారు. అపార్ట్మెంట్ లో ఏర్పాటు చేసిన కళ్యాణ మండపంలో సీతారాముల విగ్రహాలను అందంగా ముస్తాబు చేసి.. కళ్యాణ వేడుకను నిర్వహించారు. ఈ కమనీయమైన వేడుకను చూసి భక్తు లు తరించిపోయారు. పలు జంటలు కళ్యాణం లో కూర్చున్నాయి. కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.





## సిరిపురి కాలనీలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

**తెలంగాణ వీణ హైదరాబాద్..**


తార్నాక డివిజన్ పరిధిలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. లాలాపేట్ సిరిపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీలో ఆదివారం శ్రీ సీతారాముల కల్యాణం కన్నులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి సిరిపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. భారీ ఊరేగింపు మధ్య స్వామి వారిని కల్యాణ మండపానికి తీసుకొచ్చారు. వేదపండితులు భక్తులను స్వామివారి శేష వస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సిరిపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శివరామిరెడ్డి, లీగల్ అడ్వైజర్ నాగిరెడ్డి, వీరభద్ర రావు, సాంబమూర్తి తో పాటు వందలాది మంది భక్తులు కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. అనంతరం అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు.



## శాంతినగర్ లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుక

**తెలంగాణ వీణ, హైదరాబాద్**

. సికింద్రాబాద్ శాంతినగర్ లోని ప్రముఖ శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు వందలాది మంది భక్తులు భక్తిశ్రద్ధలతో హాజరై అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు. ఈ, కార్యక్రమంలో దేవస్థాన పాలకవర్గం గౌరవ అధ్యక్షులు నేతి రాములు గుప్తా, చైర్మన్ జాలిగామ పంచముఖి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఎడ్ల రామారావు కోశాధికారి ఇంగువ వెంకటేశం ఉపాధ్యక్షులు మేడి అర్జున్ రావు సహాయ కార్యదర్శులు సార మహేందర్, ఉత్పల నర్సింగ్ రావు తో పాటుపలురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవస్థానం తో పాటు కళ్యాణ మండపాన్ని రకరకాల పూలు, పండ్లతో ఎంతో అందంగా అలంకరించారు.





## అంగరంగ వైబవంగా రాములవారి పెళ్లి...

**తెలంగాణ వీణ 7 / బోడుప్పల్**

నగరంలో రాములవారి పెళ్లి అత్యంత వైభవంగా ఆదివారం జరిగింది. డప్పు వాయిద్యాలతో , బ్యాండ్ మెలలతో కనువిందుగా జరిగింది. మహిళలు హారతి పల్లెలతో రాములవారినీ సీతమ్మని ఎదురు కోలు పలికారు. శ్రీరాముని సీతమ్మని ఆశీస్సులు కావాలని మహిళలు తలంబ్రాలతో లైన్ లొ గంటలకొలది నిల్చున్నారు. ఉదయం నుంచే సీత రాముల విగ్రహాలను అలంకరించి ఊరేగించారు. కల్యాణ మండపాలను అందంగా ముస్తాబు చేసి కనులవిందుగా కమణీయంగా ఏర్పాటు చేసారు. భక్తులు తన్మాయాత్వ%శీ% పొందారు. పలు జంటలు కళ్యాణం లొ పాల్గొన్నారు. నిర్వాహకులు ఎక్కడ ఇబ్బంది కలగకుండా భక్తులకు ఏర్పాట్లు చేసారు. పెళ్లి తరువాత అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.







# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**తెలంగాణ వీణ/తార్నాక:**



మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శాంతినగర్ చౌరస్తాలో తార్నాక మాదిగ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్ ప్రొ. ఇటికాల పురుషోత్తం, మాజీ ఎమ్మెల్సీ రామ చందర్రావు, దరువు ఎల్లన్న, ఎమ్మార్పిఎస్ అశోక్ తదితరులు హాజరై జగ్జీవన్రామ్ చిత్రపటం వద్ద పూల మాలతో నివాళ్లు అర్పిం చారు. సమతావాది జగ్జీవన్ రామ్ ఆశయాలను నేటి సమాజం కొనసాగించాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కుమార్ షాను, గీతాదయాకర్, ప్రభాకర్, వీరబాబు, అనసూయమ్మ, మణెమ్మ, యాదగిరి, మహేశ్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులున్నారు.



# నారాయణ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు





**తెలంగాణ వీణ/నాచారం:**


నారాయణ పాఠశాలలో సోమవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకకి ఏజీయం గోపాల్ రెడ్డి,జి యం శ్రీబాలపరమేశ్వర్ రావు,ఆర్ అండ్ డి హెడ్స్ ,కోఆర్డినేటర్స్, ప్రధానోపాధ్యాయులు ముఖ్య అతిథులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి గ్రాడ్యుయేషన్ వేడుకను ప్రారంభించారు. ఈ పాఠశాలలో పిపిటు ఉత్తీర్ణులైన విద్యార్థులకు, ఐదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డేను నిర్వహించారు. ఈ సందర్భంతో ముఖ్య అతిథులు విద్యార్థులకు సర్టిఫికెట్లను, పతకాలను అందజేశారు. అదేవిధంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ... ఇటువంటి కార్యక్రమాలను తలపెట్టడం, విద్యార్థులను ప్రోత్సహించడం, విద్యాపనితీరును మెరుగు పరచడం ఈకార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ చాంప్స్ ఆర్ అండ్ డి మహేశ్వరి, ఈకిడ్స్ ఆర్ అండ్.డి మీనా. పిపిటు నుండి ఒకటవతరగతికి, ఐదవ తరగతి విదానిర్థులు ఆరవతరగతి వెళున్నందుకు గుర్తుగా ఈ గ్రాడ్యుయేషన నిర్వహిస్తున్నా మని విదానిర్థులకు సందేశాన్నిచ్చారు.. ఈ వేడుకలో భాగంగా విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. అందరిని అలరించారు. ఈ వేడుకలు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా హాజరై ఆనందాన్ని వ్యక్త పరిచారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం కుండా ఈ గ్రాడ్యుయేషన్ డే లో పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు ఈ సందర్భంగా తమ అనుభవాలను ఆనందోత్సాహంతో వ్యక్త పరిచారు .

# సేవ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**తెలంగాణ వీణ / బోడుప్పల్**

ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ కమాన్ వద్ద ఉన్న సేవ్ హాస్పిటల్ ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిపి షుగర్ వంటి సాధారణ వైద్య పరీక్షలతో పాటు ఈసీజీ, ఎముకల సాంద్రత, కీళ్ల నొప్పులు, ఫిజియోథెరపీ వంటి పరీక్షలను సైతం నిర్వహించి అవసరమైన వారికి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. తమ సేవ్ ఆస్పత్రి ప్రతి యేటా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ఎంతోమంది పేదలకు అండగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరూ ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి ప్రతినిధి రాజారెడ్డి తెలిపారు





# ద్వారకా నగర్ ఫేస్ వన్ కాలనీలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం





**తెలంగాణ వీణ/నాచారం:**

శ్రీరామనవమి సందర్భంగా మహానగరంలోని ద్వారకా నగర్ ఫేస్ వన్ కాలనీలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. వేలాది సంఖ్యలో భక్తులందరూ పాల్గొని సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించడం జరిగింది తదనంతరం సాయంత్రం కాలనీ పురవీధుల్లో పుష్పక వాహనం పైన శ్రీ సీతారామచంద్ర మూర్తుల పల్లకి సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సేవా కార్యక్రమంలో మహిళలందరూ మంగళ హారతులతో రామచంద్ర ప్రభువులకు స్వాగతం పలుకుతూ రామ నామ జపం చేస్తూ పల్లకి సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి ప్రెసిడెంట్ శేఖర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ భరత్, జనరల్ సెక్రటరీ తోట శ్రీనివాస్ మాట్లాడుతూ... శ్రీ సీతారాముల కళ్యాణం లోక కళ్యాణం కొరకని రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వారందరి కి కూడా ఆ శ్రీరామచంద్రమూర్తిని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని తెలియజేయడం జరిగింది.

# మాజీ మంత్రి ,మాజీ డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ శాసనసభ్యులు(ఎమ్మెల్యే) తీగుళ్ల

**తెలంగాణ వీణ/తార్నాక:**

పద్మారావు గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని లాలాపేట సిబిఎన్ నగర్ చెందిన అశోక్ మిత్ర బృందం ఆధ్వర్యంలో ప్రజలకు పండ్లు స్వీట్లు వాటర్ బాటిలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో చంద్రబాబు నగర్ వాసులు అశోక్, కరుణాకర్, అజయ్ , దయాకర్, వేణు, బూచి, వివేక్, రవి,మిత్ర బృందం ఆధ్వర్యంలో ప్రజలకు పండ్లు స్వీట్లు వాటర్ బాటిలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో చంద్రబాబు నగర్ వాసులు పాల్గొన్నారు



# నూతన ఎమ్మెల్సీ ప్రమాణస్వీకారం

## మరోరోజు ప్రమాణస్వీకారం చేయనున్న దాసోజు

**హైదరాబాద్, ఏప్రిల్7(తెలంగాణ వీణ):**

తెలంగాణ రాష్ట్ర శాసనమండలి వేదికగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీలచేత సోమవారం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణస్వీకారం చేయించారు. శ్రీపాల్‌రెడ్డి, శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, మల్కా కొమురయ్య, అంజి రెడ్డి తదితరులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్‌బాబు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు డా. లక్ష్మణ్, ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ ఏవిన్ రెడ్డి, జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. అయితే బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైనా దాసోజు శ్రవణ్ మరోరోజు ప్రమాణ స్వీకారం చేస్తారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. కాగా ఎమ్మెల్యే కోటాలో కాంగ్రెస్ నుంచి విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్‌నాయక్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం, బీఆర్ఎస్ నుంచి దాసోజు శ్రవణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కరీంనగర్ పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్య విజయం సాధించారు. అలాగే ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్థానం నుంచి పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి గెలిచారు. ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన అనంతరం బీజేపీ ఎమ్మెల్సీ అంజి రెడ్డి మాట్లాడుతూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్సీగా గెలిచినందుకు సంతోషంగా ఉందన్నారు. పార్టీ నాయకత్వానికి, గెలిపించిన ప్రతి కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. హెచ్‌సీయూ భూములు అమ్మాలని ప్రభుత్వం చూస్తోందని, విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేయడం దుర్మార్గమన్నారు. విద్యార్థులపై పెట్టిన కేసులు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య మాట్లాడుతూ.. తనను గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. రాష్ట్ర నాయకత్వానికి, కేంద్ర నాయకత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు.

# పోలీసుల విచారణకు హాజరైన ప్రభాకర్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్7(తెలంగాణ వీణ):**

రాష్ట్రంలో ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూపుతుండడంతో బెంబేలెత్తిపోతున్నారు. ఇంట్లో నుంచి బయటకు వెళ్లాలంటేను జంకుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రజలకు వాతావరణశాఖ తీపికబురు చెప్పింది. రాగల మూడునాలుగు రోజులు రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. దక్షిణ మధ్య బంగాళాఖాతం మధ్య ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడిందని పేర్కొంది. రాగల 24గంటల్లో బంగాళాఖాతంలో వాయువ్య దిశగా పయనించనున్నది.

# హెచ్ సీయు భూముల వివాదం పై ప్రభుత్వం ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీని తీవ్రంగా వ్యతిరేకేస్తున్నాం..

## ఏబీవీపీ స్టేట్ జాయింట్ సెక్రటరీ అలివేలి రాజు

**తెలంగాణ వీణ/ఓయూ:**

హెచ్ సీయు 400 ఎకరాల భూమినీ పరిరక్షించడానికి సుప్రీం కోర్టు ఒక నిపుణులతో కూడిన కమిటీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరితే ప్రభుత్వం ఆ కమిటీని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంత్రులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసి ఆ యొక్క భూములను లాక్కొడానికి దొంగలు దొంగలు ఊర్లు పంచుకున్నాట్టు ఆ యొక్క ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులతో కమిటీని ఏర్పాటు చేసినా విధానం చూస్తే ఈ ప్రభుత్వానికి యూనివర్సిటీ భూములను పరిరక్షణ పై ఏ మాత్రం చిత్త శుద్ధి ఉందో యావత్తు విద్యార్థి లోకానికి అర్థం అవుతుంది.మొన్నటికి మొన్న సుప్రీం కోర్టు మొట్టికాయలు వేసి పారదర్శకంగా ఆ యొక్క భూముల పై నివేదిక సమర్పించాలనీ కోరితే ప్రభుత్వం కబ్జాకోరులాగా రియల్ ఎస్టేట్ బ్రోకార్లాగా వాళ్ళ పార్టీ నాయకులనే కమిటీలో పెట్టడం సిగ్గు చెట్టు. ఈ కమిటీ వ్యవహారాలు చూడడానికి స్వయాన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ రాష్ట్ర ప్రభుత్వం నియమించడం నిజంగా ఇది విద్యార్థుల భూములను కాపాడడానికి వేసిన కమిటీ ఆ లేక ఆ భూములను కబ్జా చేయడానికి వచ్చిన త్రిసభ్య దొంగల బ్రోకర్ల కమిటీ ఆ అని యావత్తు విద్యార్థి లోకం ప్రశ్నిస్తుంది. ఇప్పటికైనా ఈ కమిటీని వెనక్కి తీసుకొని ఆ యొక్క యూనివర్సిటీ భూములను పరిరక్షణ కోసం సిట్టింగ్ జడ్జ్ తో కూడిన నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి ఆ భూములను కాపాడాలని డిమాండ్ చేస్తున్నాం..



# పాములపర్తి లో వైభవంగా

# రాములోరి కల్యాణం...

## 20 మంది దంపతులులతో కల్యాణ మహోత్సవం

**తెలంగాణవీణ, సిద్ధిపేట**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. 20 మంది జంటల ఆధ్వర్యంలో సాములోరి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. జై శ్రీరామ్ అంటూ భక్తుల నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది . శ్రీరామ నామస్మరణతో భక్తులు మైమరిచిపోయారు. కాశీవిశ్వేశ్వర ఆలయ పరిసర ప్రాంతాలు ఆధ్యాత్మికశోభ సంతరించుకుంది. వేద పండితులు కార్తీక్ శర్మ మంత్రోచ్చారన మధ్య సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. ఈసందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి, అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు దేశాయి రాజశేఖర శర్మ , ఆలయ వ్యవస్థాపకులు హనుమంతరావు, మురికి శ్యాంసుందర్ రావు, తాడూరి స్వామి గౌడ్, బేతి కిష్ట రెడ్డి, బేతి నరేందర్ రెడ్డి, తాడూరి దుర్గా ప్రసాద్ గౌడ్, అర్ధం లక్ష్మణ్, తాండ నర్సింలు గౌడ్, తాండ నర్సింహులు గౌడ్, షాదుల్లా గౌడ్, అంబుగౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఏడెల్లీ విష్ణు,బోయిని మల్లేష్, గిరి, ఉప్పరి కమలాకర్, శ్రీధర్ మహేష్, నర్సింగ్ రావు,బెలిదే వెంకటేష్, అనంతరం గ్రామస్తుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకిసేవ ఘనంగా నిర్వహించారు.







# గాంధీ కుటుంబ కనుసన్నల్లోనే పార్టీ

## పేరుకే మల్లికార్జున ఖర్గే నాయకత్వం

## వ్యవహారాలన్నీ రాహుల్ కనుసన్నల్లోనే

**న్యూఢిల్లీ,ఏప్రిల్7(తెలంగాణ వీణ):**



కాంగ్రెస్ పార్టీలో నాయకత్వం మారినా..పెత్తనం అంతా ఇప్పటికీ ఆ ముగ్గురి చేతుల్లోనే ఉంది. వారి కనుసన్నల్లోనే పార్టీ నడుస్తోంది. సోనియా,రాహుల్, ప్రియాంకలే నిర్దేశం చేస్తున్నారు. ఎందరు నేతలు ఉన్నా గాంధీ కుటుంబ సభ్యులకు మించిన నాయకులు కనపడడం లేదు. దళితనేత మల్లికార్జు ఖర్గే కేవలం పేరుకే అధ్యక్షుడు. విధానపరమైన నిర్ణయాలు తీసుకోలేరు. రాహుల్ కోటరఈ చెప్పినట్లుగా నడుచుకోవాల్సిందే. దీనికితోడు వయసు మీదపడడంతో పెద్దగా ఉత్సాహంగా కనిపించడం లేదు. అందుకే రాహుల్ స్థానంలో రాగలిగిన బలమైన నాయకుడెవరూ కాంగ్రెస్‌లో కనపడడం లేదు. రానున్న రోజులన్నీ కాంగ్రెస్‌కు పరీక్షను నిలిపేవే. ఎందుకంటే ఇప్పటి వరకు అన్నా చెల్లెళ్లు పెద్దగా సాధించేందేమీ లేదు. అలాగే వారు సాధిస్తారన్న ఆశలు కూడా లేవు. ఇకపోతే వీరిని కాదని సోనియా ఎలాంటి నిర్ణయం తీసుకునేలా లేరు. మరీ ముఖ్యంగా అధికారం దక్కితే రాహుల్‌కే పగ్గాలు కట్టబెట్టాలన్నది సోనియా వ్యూహంగా ఉంది. కర్నాటక, ఆ తరవాత తెలంగాణలో అధికారం దక్కడంతో కొంత ఊరట లభించింది. ప్రియాంకకు పగ్గాలు అప్పగిస్తే ఏమైనా అదృష్టం మారుతుందా అని కూడా కొందరు ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్‌ను తుడిచిపెడితే బిజెపికి దేశంలో ఇక తిరుగుండదు. ఆ తర్వాత భారత రాజకీయాలు పూర్తిగా బిజెపి చేతుల్లోకి మారుతాయి. ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ కూడా పూర్తిగా కనుమరుగు కానుంది. కాంగ్రెస్ కనుమరుగయితే ప్రాంతీయ పార్టీలను తొక్కేయాలని మోడీ చూస్తారు. వివిధ పద్ధతులతో మోదీ ప్రస్తుతం అనుసరిస్తున్న వ్యూహం కారణంగా కాంగ్రెస్ గింగిరాలు కొట్టుకుంటోంది. ఐటి శాఖ నోటీసులు, అకౌంట్లు సీజ్ చేయడం, జరిమానాలు విధించడం అంతా ఓ పద్దతి ప్రకారం సాగుతున్నాయి. కాంగ్రెస్ విముక్త భారత్ అన్న నినాదం పూర్తిగా సాకారం అయ్యే దిశగా భారత రాజకీయాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ పూర్తిగా అంతమయితే ప్రాంతీయ పార్టీలను తుడిచిపెట్టడం బిజెపికి పెద్ద విషయం కాకపోవచ్చు. ఎందుకంటే ప్రాంతీయ పార్టీలన్నీ అవినీతి ఊబిలో కూరుకుని పోయాయి. ఈ అవినీతే అస్త్రంగా మోడీ వాటిని దునుమాడే అవకాశం ఉంది. కాంగ్రెస్ బలపడడం కాంగ్రెస్‌కు మాత్రమే ముఖ్యం కాదు, మొత్తం ప్రజాస్వామ్యానికి, మన సమాజానికి కూడా ఎంతో ముఖ్యం అని గుర్తించాలి. కాంగ్రెస్ జీవన్మరణ సమస్య నెదుర్కొంటున్నదని స్పష్టంగా తెలుసు. ఇక ప్రస్తుతం ఓ ఎంపిగా మాత్రమే ఉన్న రాహుల్ షాడో అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. రాహుల్ నాయకత్వాన్ని ప్రశ్నించగల ధైర్యం కాంగ్రెస్ పార్టీలో ఎవరికీ లేదు. కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ రాహిత్యాన్ని ఉల్లఘించినా పెద్దగా పట్టింపు ఉండదు. రెండు రకాలుగా నేతలను కాంగ్రెస్ అధిష్టానం పోషించడం అనాదిగా వస్తోంది. అందుకే అది అరాచక పార్టీగా పేరొందింది. అసమ్మతి లేకుండా గట్టిగా హెచ్చరికలు చేసిన దాఖలాలు లేదు. పార్టీలో నాయకులు అందరినీ కలుపుకుని విజయం వైపు నడిపించాలన్న ఆలోచన రాహుల్ ఉన్నట్లుగా కనిపించడం లేదు. గ్రూపులను ప్రోత్సహిస్తున్నారు. రాష్ట్రాల్లో అసమ్మతి నేతలు చెలరేగకుండా చూసుకోవాలి. ముందు పార్టీలో చిల్లర రాజకీయాలను తగ్గించుకోవాలి. కలసికట్టుగా పోరాడాలన్న కార్యాచరణ సిద్దం చేసుకోవాలి. అప్పుడే కాంగ్రెస్ కొంతయినా ప్రభావం చూపగలదు.

# 3 వ ప్రపంచ తెలుగు

# మహా సభల లోగో ఆవిష్కరణ.

**తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో :**

మాతృ భాషకు పెద్ద పీట వేయడం ప్రభుత్వ, ప్రజల బాధ్యత అని, మాతృ భాషలో మాట్లాడడం ప్రతి ఒక్కరూ గర్వం గా భావించాలని , విద్యా బోధనలో తెలుగుకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని , మాకు రాజకీయ జీవితం ప్రసాదించిన. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు తెలుగు భాష, సంస్కృతి, తెలుగు వారి స్వాభిమానం కోసం జీవించి అందరికీ ఆదర్శం గా నిలిచారని శాససభాధిపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగు సంస్కృతి కి ప్రాధాన్యత నిస్తూ మాతృ భాషను మరింత ముందుకు తీసుకు వెళ్ళే విధంగా చర్యలు తీసుకోవడం అభినందనీయం అని అయ్యన్న పాత్రుడు అన్నారు.డా.గజల్ శ్రీనివాస్, ఆంధ్ర సారస్వత పరిషత్తు , ఆంధ్ర ప్రదేశ్ ఆధ్యక్షంలో 2026



జనవరి 3,4,5 తేదీలలో అమరావతి రాజధాని ప్రాంతం గుంటూరు శ్రీ సత్య సాయి స్పిరిచువల్ సిటీ గ్రౌండ్స్ లో 3 వ ప్రపంచ తెలుగు మహా సభలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని ప్రశంసించారు. తదుపరి ఆంధ్ర సారస్వత పరషత్తు, ఆంధ్ర ప్రదేశ్ మూడవ ప్రపంచ తెలుగు మహా సభలు -2026 లోగో ను గోల్ఫ్ క్లబ్ , విశాఖపట్నం లో ఘనంగా ఆవిష్కరించారు..డా. గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు భాషాభిమాని అయిన ఆత్మీయులు , ఆంధ్ర ప్రదేశ్. శాసన సభ

సభాధిపతి అయ్యన పాత్రుడు చేతుల మీదుగా లోగో ఆవిష్కరణ జరగడమంటే ప్రతి తెలుగు బిడ్డ ఈ లోగో ను ఆవిష్కరించి నట్టే అని, ఆంధ్ర మేవ జయతే అన్న నినాదం తో ఆంధ్ర ప్రదేశ్ లో అతి పెద్ద తెలుగు పండుగగా తెలుగు మహా సభలు జరుగుతాయని, ముఖ్య మంత్రులు, గవర్నర్లు, కేంద్ర ప్రముఖులు, దేశాధినేతలు, న్యాయమూర్తులు, చలన చిత్ర, సాహితీ, సాంస్కృతిక ప్రముఖులు ఈ పండుగలో పాల్గొంటారని డా. గజల్ శ్రీనివాస్ తెలిపారు. యువతకు, విద్యార్థినీ విద్యార్థులకు ఈ తెలుగు మహా సభలలో వారి సాంస్కృతిక ప్రదర్శనలకు ప్రాధాన్యత నిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పరిషత్ కార్యదర్శి ధవేజీ, మేడికొండ శ్రీనివాస్ చౌదరి, తెలుగు మహా సభల ముఖ్య సమన్వయ కర్త పి.రామచంద్ర రాజు, రెడ్ క్రాస్ రాష్ట్ర అధ్యక్షులు వై.డి.రామారావు, కళా భారతి అధ్యక్షులు ఎమ్.ఎస్.ఎన్.రాజు, కోడూరి సుశీల తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిది ప్రజావ్యతిరేక విధానం

## వక్ఫ్ చట్టంలో ముస్లిమేతరులకు

## స్థానం సరికాదు

## ప్రజల మౌళిక వసతులు పట్టించుకోని ప్రభుత్వం

## సిపిఎం సీనియర్ నాయకులు గఫూర్

**కర్నూలు,ఏప్రిల్7(తెలంగాణ వీణ):**

దేశంలో రోజురోజుకు ఫాసిజం పెరుగుతోందని సిపిఎం సీనియర్ నాయకులు గఫూర్ ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని చెప్పారు. వక్ఫ్ సవరణ చట్టం ఏకపక్షమని అభిప్రాయపడ్డారు. ఇందులో ముస్లిమేతరులను సభ్యులగా చేయాలన్న నిర్ణయం సరికాదని అన్నారు. మార్క్సిజాన్ని ముందుకు తీసుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు.కేంద్రంలోని బిజెపి మతోన్మాద శక్తుల మనువాద పాలన, ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణ పేరుతో కార్పొరేట్లకు జాతి సంపదను అప్పచెప్పే విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఇకపోతే ఉపాధి కార్మికులను ఆదుకోవాలని అన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా వారికి కనీస వసతులు కల్పించాలని అన్నారు. ఏప్రిల్ మొదటి వారంలోనే ఎండలు ప్రతాపం చూపుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరాయి. ఈ ఎండలతో ఉపాధి కార్మికులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వేసవి నేపథ్యంలో గతంలో ప్రతిరోజూ ఒక్కో కార్మికుడికి రెండు లీటర్ల తాగునీటి కోసం రూ.5 వేతనంతో పాటు ఇచ్చేవారు. ఇప్పుడా పరిస్థితి లేదని కార్మికులు తెలిపారు. తట్టకు రూ.3, గునపానికి రూ.5 ఇవ్వడం కూడా నిలిపివేశారని చెబుతున్నారు. ఒఆర్‌ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని అధికారులు చెబుతున్నా క్షేత్ర స్థాయిలో మాత్రం పూర్తిగా అందట్లేదు. పని ప్రదేశంలో కనీస వసతులను కల్పించడం ప్రభుత్వం మరిచిందని పలువురు ఉపాధి కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనులు చేస్తున్న కార్మికులను వసతుల గురించి ఆరా తీయగా నీడ కోసం కనీసం టెంట్లు కూడా లేవు.

# మట్టిలో మాణిక్యాలను వెలికి తీసిన "విపంచి"

## జీవన సాఫల్య, ఉగాది పురస్కారాలు

**తెలంగాణవీణ , హైదరాబాద్ :**

భాషా సంస్కృతిక శాఖ సౌజన్యంతో, విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ విశ్వ వాసు నామ ఉగాది పురస్కారాలు -2025, 2022, 23, 24, జీవన సాఫల్య పురస్కారాలను రవీంద్ర భారతి లోని ఆడిటోరియంలో నిర్వహించారు. విపంచి చైర్మన్ అనుముల శ్రీనివాస్ అధ్యక్షతన, ముఖ్య అతిథిగా డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి స్పెషల్ గ్రేడ్ కలెక్టర్ ముఖ్య అతిథుల చేతుల మీదుగా అవార్డు లను ప్రధానం చేశారు. వివిధ రంగాలలో పని చేసి గుర్తింపు లేకుండా గ్రామీణ ప్రాంతాలలో సేవలను అందిస్తున్న మట్టిలో మాణిక్యాలను వెలికి తీసి వారికి అవార్డు లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక, ఆరోగ్యం, విద్య, సాహిత్యం, కళలు వివిధ రంగాలలో బయటి ప్రపంచానికి తెలియని ఎందరినో "విపంచి ఫౌండేషన్" గుర్తించి అవార్డులు ఇవ్వటం ఎంతో గర్వకారణం అని అన్నారు. నేటి సమాజంలో డబ్బులు ఇచ్చి అవార్డులు కొనుక్కునే వారు ఉన్నారని, ఈ అవార్డుల ఎంపికలో వీరి నైపుణ్యాన్ని చూస్తేనే తెలిసిపోతుందని గుర్తు చేశారు. అవార్డు గ్రహీతలు వారి మనోగతలను తెలియజేశారు. ఎక్కడో మారుమూల పల్లెల్లో ఉన్న మా సేవలను గుర్తించి ఈ అవార్డులు అందజేసిన విపంచి ఫౌండేషన్ నిర్వాహకులు అడుగుల శ్రీనివాస్, వారి మిత్ర బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జీవన సాఫల్య పురస్కార గ్రహీతలు : ప్రొఫెసర్ ఎన్ లక్ష్మణరావు, హైదరాబాద్ (2022), కూర రఘువీర్, హైదరాబాద్ (2023), గాదె వినోద్ రెడ్డి, నల్గొండ జిల్లా (2024)ఉగాది పురస్కార గ్రహీతలు (2022): పోలోజు రాజు గాయకులు యాదాద్రి భువనగిరి జిల్లా, సామల పణికుమార్, సాహిత్యం నల్లగొండ జిల్లా, ఎండి ఫర్వాత్ సామాజికం (ప్రజారోగ్య కోవిడ్ 19 వారియర్) యాదాద్రి భువనగిరి జిల్లా, గడ్డం సత్యనారాయణ సామాజికం (గ్రామీణ గ్రంథాలయ సేవ) సూర్యాపేట జిల్లా, శ్రీపాద శ్రీనివాస్ సాహిత్యం రంగారెడ్డి జిల్లా (2023): రామోజీ పాండు రంగా చారి జానపద గాయకులు రంగారెడ్డి జిల్లా, డాక్టర్ నర్ర ప్రవీణ్ రెడ్డి సాహిత్యం నల్లగొండ జిల్లా, చిట్టిపోలు వెంకటేశం యక్షగానం, యాదాద్రి భువనగిరి జిల్లా, మంద అనిల్ సామాజికం, గ్రంథాలయ స్థాపన, పెద్దపల్లి జిల్లా, అంతటి సదానందం సాహిత్యం నల్లగొండ జిల్లా, (2024): డాక్టర్ కళ్యాణ చక్రవర్తి సామాజికం, (ప్రజా ఆరోగ్యం) నల్గొండ జిల్లా, సర్దార్ బహదూర్ సింగ్ సాహిత్యం నల్గొండ జిల్లా, కొండపి వెంకట గణేష్ బాబు సామాజికం, విశాఖపట్నం జిల్లా, గంట రామ్మోహన్ రెడ్డి సామాజికం ( గ్రామీణ గ్రంథాలయ స్థాపన) కడప జిల్లా, శ్రీయాన్ శ్రీరంగం బాలల కార్టూనిస్ట్ హైదరాబాద్ జిల్లాల వారిని ప్రశంసా పత్రం, మెమొంటో, శాలువా లతో సత్కరించారు. ఈ సందర్భంగా విపంచి చైర్మన్ అనుముల శ్రీనివాసు మాట్లాడుతూ అవార్డుల కార్యక్రమానికి మేము పిలువగానే విచ్చేసిన ముఖ్య అతిథులు, అవార్డు గ్రహీతలు, భాషా సంస్కృతిక సంస్థకు, అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో సినీ గేయ రచయిత అభినయ శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారుడు దరువు అంజన్న, సాహిత్య



అకాడమీ కార్యదర్శి నామోజు బాలా చారి, నక్కెర్తి శ్రీనివాస్, నాగభూషణం, ఆనందు, కనకాచారి, ప్రసాద్ శ్రీనివాసు, కూరెళ్ల నరసింహ చారి, అనుముల అక్షయ, అందోజ్ ఉమారాణి, మానస, నికిత, హర్షిత, మిధున వివిధ రంగాల అవార్డు గ్రహీతలు, నిర్వాహకులు విపంచి ఫౌండేషన్ సభ్యులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు





తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
మంగళవారం 08 ఏప్రిల్ 2025

# క్రీడలు



# ఇంగ్లాండ్ వైట్ బాల్ కెప్టెన్‌గా హ్యారీ బ్రూక్



ఇంగ్లాండ్ వైట్ బాల్ కెప్టెన్‌గా స్టార్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ ఎంపికయ్యాడు. యువ ఆటగాడు హ్యారీ బ్రూక్ కు వన్డేలు, టీ20ల్లో సారథ్య బాధ్యతలను ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు అప్పగిస్తూ కీలక ప్రకటన చేసింది. ఈ ఏడాది జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఇంగ్లాండ్ పేలవ ప్రదర్శన చేసింది. ఈ క్రమంలో నైతిక బాధ్యత వహిస్తూ జోస్ బట్లర్ కెప్టెన్సీకి రాజీనామా చేశాడు. ఈ నేపథ్యంలో హ్యారీ బ్రూక్‌ను వైట్ బాల్(పరిమిత ఓవర్ల క్రికెట్) కెప్టెన్‌గా నియమించారు. హ్యారీ బ్రూక్ 2022లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన నాటి నుంచే ఇంగ్లండ్ భవిష్యత్ కెప్టెన్ గా ముందుకు సాగాడు. హ్యారీ బ్రూక్ ఇప్పటికే వన్డేలు, టీ20ల్లో వైస్ కెప్టెన్ గా వ్యవహరించాడు. 2024లోనే జోస్ బట్లర్ వారసుడిగా హ్యారీ బ్రూక్ ఎంపికయ్యాడు. హ్యారీ బ్రూక్ ఇంగ్లాండ్ తరపున అన్ని ఫార్మాట్లలో ఆడుతున్నాడని తెలిసిందే.2024లో ఆస్ట్రేలియాతో జరిగిన స్వదేశీ వన్డేలకు జోస్ బట్లర్ లేనప్పుడు జట్టుకు నాయకత్వం వహించాడు.కెప్టెన్ అయిన తర్వాత హ్యారీ బ్రూక్ మాట్లాడుతూ.. ఇంగ్లాండ్ వైట్ బాల్ జట్టుకు కెప్టెన్ కావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు పేర్కొన్నాడు. చిన్నప్పుడు బర్లీ వార్ఫెడేల్‌లో క్రికెట్ ఆడుతున్న నాటి నుంచి యార్క్ షైర్ కు ప్రాతినిధ్యం వహించాలని, ఇంగ్లాండ్ తరపున ఆడాలని, ఒకరోజు జట్టుకు కెప్టెన్ గా ఉండాలని కలలు కన్నానని.. ఇప్పుడు ఆ అవకాశం రావడం చాలా అదృష్టంగా భావిస్తున్నానన్నాడు. అడుగడుగున తనకు మద్దతు ఇచ్చిన కుటుంబానికి, కోచ్ లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నాడు. వారు తనపై ఉంచిన నమ్మకం చాలా తేడాను తెచ్చిపెట్టిందన్నారు. వారు లేకుండా తాను ఈ స్థితిలో ఉండేవాడిని కాదన్నాడు. ఇంగ్లాండ్ జట్టును ముందుకు తీసుకెళ్లడానికి.. సిరీస్‌లు, ప్రపంచ కప్ లు , కీలక టోర్నమెంట్లు గెలుచుకునే దిశగా కృషి చేస్తానని అన్నాడు.26 ఏళ్ల హ్యారీ బ్రూక్ తన కెరీర్లో ఇప్పటివరకు ఇంగ్లాండ్ తరపున 24 టెస్టులు, 26 వన్డేలు, 44 టీ20 మ్యాచ్ లు ఆడాడు. టెస్టులలో బ్రూక్ 58.5 సగటుతో బ్యాటింగ్ చేస్తూ 2281 పరుగులు చేశాడు. అతను టెస్టుల్లో 8 సెంచరీలు, 10 హాఫ్ సెంచరీలు సాధించాడు. వన్డేల్లో బ్రూక్ ఒక సెంచరీ, 5 అర్థ సెంచరీల సాయంతో 816 పరుగులు చేశాడు. టీ20ల్లో హ్యారీ బ్రూక్ 798 పరుగులు చేశాడు. ఇందులో 4 అర్ధ సెంచరీలు ఉన్నాయి.భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ఇంగ్లాండ్ కొత్త కెప్టెన్ హ్యారీ బ్రూక్ పై రెండేళ్ల నిషేధం విధించింది. ఐపీఎల్ 2025 మెగావేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ రూ.6.25 కోట్లకు కొనుగోలు చేసినప్పటికీ.. ఇంగ్లాండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ తన పేరును పోటీ నుంచి ఉపసంహరించుకున్న తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు. బీసీసీఐ నిబంధనల ప్రకారం.. ఒక ఆటగాడిని వేలంలో కొనుగోలు చేసి ఆపై ఎటువంటి గాయం లేకుండా వైదొలగాలని నిర్ణయించుకుంటే అతనపై రెండేళ్ల నిషేధం విధించబడుతుంది.



# విరాట్ కోహ్లీ, రజత్ పటీదార్ ఊచకోత.!

ఐపీఎల్ 2025 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) బ్యాటర్ల జోరు కొనసాగుతోంది. వాంఖడే వేదికగా ముంబై ఇండియన్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ఆర్‌సీబీ 222 పరుగుల భారీ లక్ష్యాన్ని నమోదు చేసింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆర్‌సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 221 పరుగుల భారీ స్కోర్ చేసింది. విరాట్ కోహ్లీ(42 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సర్లతో 67), రజత్ పటీదార్(32 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లతో 64) విధ్వంసకర హాఫ్ సెంచరీలతో చెలరేగారు.దేవదత్ పడిక్కల్(22 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 37), జితేశ్ శర్మ(18 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లతో 40 నాటౌట్) దూకుడుగా ఆడారు. ముంబై ఇండియన్స్ బౌలర్లలో హార్దిక్ పాండ్యా(2/45),ట్రెంట్ బౌల్ట్ రెండేసి వికెట్లు తీయగా.. విఘ్నేష్ పుతుర్‌కు ఓ వికెట్ దక్కింది. జస్‌ప్రీత్ బుమ్రా(0/29) పొదుపైన బౌలింగ్‌తో ఆర్‌సీబీ భారీ స్కోర్‌ను అడ్డుకున్నాడు.

## చరిత్ర సృష్టించిన విరాట్ కోహ్లీ!

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించాడు. టీ20 క్రికెట్‌లో 13 వేల పరుగుల మైలురాయి అందుకున్న తొలి భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ముంబై ఇండియన్స్‌తో వాంఖడే వేదికగా సోమవారం జరిగిన మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్‌కు ముందు 13 వేల పరుగుల క్లబ్‌లో చేరేందుకు విరాట్ కోహ్లీ 17 పరుగుల దూరంలో నిలిచాడు. ముంబై ఇండియన్స్ స్టార్ పేసర్ ట్రెంట్ బౌల్ట్ వేసిన మూడో ఓవర్‌లో చివరి రెండు బంతులను కోహ్లీ బౌండరీలు బాది 13వేల పరుగుల మైలురాయిని అందుకున్నాడు. ఓవరాల్‌గా ఈ ఘనతను అందుకున్న ఐదో బ్యాటర్‌గా నిలిచాడు. అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించిన రెండో బ్యాటర్‌గా రికార్డ్ సాధించాడు. విరాట్ కోహ్లీ కంటే ముందు క్రిస్ గేల్ 381 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఫీట్ సాధించగా.. విరాట్ కోహ్లీ 386వ ఇన్నింగ్స్‌లో ఈ రికార్డ్ అందుకున్నాడు. టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన జాబితాలో క్రిస్ గేల్(14562) అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. అలెక్స్ హేల్స్ (13610), షోయబ్ మాలిక్ (13557), కీరన్ పోలార్డ్(13537), విరాట్ కోహ్లీ కంటే ముందున్నారు.



# సన్‌రైజర్స్ ఐపీఎల్ 2025 ట్రోఫీ చేజారినట్టే!

ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ పాత్ర దయనీయంగా మారింది. ఏ చిన్న జట్టు అయినా కూడా సన్‌రైజర్స్‌పై సులువుగా గెలిచేయొచ్చు అనేలా రీతిలో ఆరెంజ్ ఆర్మీ చెడ్డ పేరు తెచ్చుకుంటోంది. ఐదో మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ చేతిలో ఓడిపోయి నాలుగో ఓటమిని ఖాతాలో వేసుకుని పాయింట్ల పట్టికలో తన చివరి స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. ఉప్పల్ స్టేడియంలో జరిగిన అతి తక్కువ సాధారణ స్కోర్‌ను కాపాడుకోలేక గుజరాత్‌కు మ్యాచ్‌ను అప్పగించింది. 7 వికెట్ల తేడాతో అత్యంత సులువుగా గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌ను వశం చేసుకుంది. 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 152 పరుగులు చేయగా.. గుజరాత్ టైటాన్స్ 3 వికెట్ల నష్టానికి 16.4 ఓవర్లలో లక్ష్యం ఛేధించింది.టాస్ ఓడిపోయి బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ తన సొంతగడ్డపై భారీ స్కోర్ చేయలేకపోవడం గమనార్హం. గతంలో అత్యంత భారీ స్కోర్లు నమోదు చేసిన స్టేడియంలోనే 152 పరుగులు నమోదు చేసింది. అది 8 వికెట్లు కోల్పోయి చేయడం ఇదే తొలిసారి కావొచ్చు. ఈసారి టాపార్డర్లు చేతులెత్తేయకుండా అతి తక్కువ పరుగులు సాధించారు. నితీశ్ కుమార్ రెడ్డి చేసిన 31 పరుగులు అత్యధిక స్కోర్ కావడం విశేషం. అభిషేక్ శర్మ (18), ట్రావిస్ హెడ్ (8), ఇషాన్ కిషన్ (17), హెన్రిచ్ క్లాసెన్ (27), అనికేత్ వర్మ (18), పాట్ కమిన్స్ (22లి), షమీ (6) ఇలా పరుగులు చేశారు. గుజరాత్ బౌలింగ్ అద్భుతంగా వేసింది. మరోసారి మహ్మద్ సిరాజ్ బంతితో దుమ్మురేపాడు. నాలుగు వికెట్లు తీసి సన్‌రైజర్స్ బ్యాటర్లను వెంటవెంటనే మైదానం నుంచి సిరాజ్ మియా పంపించి వేశాడు. ప్రసిధ్ కృష్ణ, సాయి కిశోర్ తలా రెండు వికెట్లు తీశారు.సన్‌రైజర్స్ విధించిన తక్కువ లక్ష్యాన్ని గుజరాత్ టైటాన్స్ బ్యాటర్లు సునాయాసంగా ఛేధించారు. 16.4 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 153 పరుగులు చేసి మ్యాచ్‌ను సొంతం చేసుకున్నారు. జోస్ బట్లర్ డకౌట్ కాగా.. సాయి సుదర్శన్ ఐదు పరుగులకే పరిమితమైన వేళ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రెచ్చిపోయి ఆడాడు. 43 బంతుల్లో 61 పరుగులు చేసి మరోసారి కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. మొత్తం 9 ఫోర్లు బాదాడు. గిల్‌కు జత కట్టిన వాషింగ్టన్ సుందర్ అద్భుత ప్రదర్శన చేసి అర్థ శతకానికి ఒక్క పరుగు దూరంలో నిలిచాడు. రూథర్ ఫోర్డ్ (35) పరుగులతో రాణించడంతో టైటాన్స్ విజయం సాధించింది. బ్యాటర్లు చేసిన తక్కువ స్కోర్‌ను సన్‌రైజర్స్ బౌలర్లు కాపాడలేకపోగా.. మ్యాచ్‌ను ముందే అప్పగించేశారు. సీనియర్ బౌలర్ మహ్మద్ షమీ 2 వికెట్లతో పర్వాలేదనిపించగా.. పాట్ కమిన్స్ ఒక వికెట్ తీశారు. మిగతా బౌలర్లు వేశామంటే వేశామన్నట్టు వారి ప్రదర్శన ఉంది. బ్యాటర్లు.. బౌలర్లు విఫలమవడంతో నాలుగో మ్యాచ్‌ను కూడా ఇచ్చేసుకుని పాయింట్ల పట్టికలో చివరి స్థానాన్ని సన్‌రైజర్స్ సభ్యులు పదిలం చేసుకున్నారు.తొలి మ్యాచ్‌లో అద్భుతంగా ఆడినా జట్టు ఇది అని సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుపై సందేహాలు వస్తున్నాయి. తొలి మ్యాచ్‌లో భారీ స్కోర్ చేయడమే కాకుండా ఆ మ్యాచ్‌ను గెలవడంతో ఈసారి కూడా మళ్లీ ఆరెంజ్ ఆర్మీ ఫైనల్ దాకా వెళ్తుందని అందరూ ఊహించారు. ప్రత్యర్థి జట్లు కూడా బెంబేలెత్తిపోయాయి. అనంతరం ఏం జరిగిందో ఏమిటో తెలియదు కానీ అనంతరం జరిగిన ప్రతి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ ఓడిపోతుంది. జట్టుతో సంబంధం లేకుండా ఆడిన ప్రతి మ్యాచ్ ఓడిపోవడం సన్‌రైజర్స్ అభిమానులకే కాదు ప్రతి క్రికెట్ అభిమానికి విస్తుగొలుపుతోంది. బ్యాటింగ్, బౌలింగ్‌తోపాటు అన్నింట్లో సమష్టి వైఫల్యంతో వరుస మ్యాచ్‌లు కోల్పోతోంది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో ఉన్న సన్‌రైజర్స్ సెమీస్‌కు వెళ్లే అవకాశాలు దాదాపుగా కష్టంగా కనిపిస్తోంది. రానున్న మ్యాచ్‌ల్లో దాదాపుగా అన్ని గెలిస్తే తప్ప అవకాశం లేదు. మరి తదుపరి మ్యాచ్‌ల్లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఎలాంటి ప్రదర్శన చేస్తుందో వేచి చూడాలి.



# వాదంలో ఇరుక్కున్న అశ్విన్..

ఐపీఎల్ 2025లో ఎన్నో అంచనాలతో చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి వచ్చిన ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్.. ఆశించినంత స్థాయిలో ఆడట్లేదు. బౌలింగ్ లో అశ్విన్ సగటు 40 ఉండగా, ఎకానమీ రేటు 9కి పైగా ఉంది. దీంతో అతడిపై విమర్శలు గట్టిగానే వస్తున్నాయి. ఈ నేపథ్యంలో అశ్విన్ మరో కొత్త వివాదంలోకి చిక్కుకున్నాడు. దీంతో విమర్శలు మరింత ఎక్కువై.. అశ్విన్ పై ఒత్తిడి ఎక్కువైపోయింది. ఈ ఐపీఎల్ సీజన్‌లో అశ్విన్ మాత్రమే కాదు మొత్తం సీఎస్కే మొత్తం జట్టు కూడా పేలవ ప్రదర్శన చేస్తోంది. ఇప్పటి వరకు ఆడిన నాలుగు మ్యాచుల్లో మూడింటిలో ఓడింది. పాయింట్ల పట్టికలో కూడా కిందకి పడిపోయింది. జట్టులోని కీలక బ్యాటర్లంతా చేతులెత్తేస్తున్నారు. కేవలం ఆ జట్టులోని స్పిన్నర్ నూర్ అహ్మద మాత్రమే రాణిస్తున్నాడు. జరిగిన నాలుగు మ్యాచ్‌ల్లో 10 వికెట్లు తీసి ఆకట్టుకున్నాడు. కానీ అశ్విన్ కు చెందిన యూట్యూబ్ ఛానల్ మాత్రం నూర్ అహ్మద్ పై తీవ్ర విమర్శలు చేసి వివాదంలో ఇరుక్కుంది. ఇటీవలే ఏప్రిల్ 5న ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచులో ఓడిపోయింది. అప్పుడు రవించంద్రన్ అశ్విన్ యూట్యూబ్ ఛానల్‌లో ఒక ప్యానలిస్టు.. నూర్‌పై ఇష్టమొచ్చి మాట్లాడాడు. అసలు అతడిని కొనుగోలు చేయాల్సింది కాదని తీవ్ర పేర్కొన్నాడు. దీంతో రవిచంద్రన్ తో పాటు అతడి ఛానల్ పై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఆ తర్వాత అశ్విన్ ఛానల్.. ఈ విషయంపై వివరణ ఇచ్చింది. ఇకపై చెన్నై మ్యాచ్‌ల కవరేజీకి దూరంగా ఉంటున్నట్లు అధికారికంగా ప్రకటించింది. అశ్విన్‌కు ఈ విమర్శలకు ఎలాంటి సంబంధం లేదని వెల్లడించింది.



# ఇషాంత్ శర్మకు భారీ జరిమానా!

గుజరాత్ టైటాన్స్ పేసర్ ఇషాంత్ శర్మకు షాక్ తగిలింది. క్రీడా పరికరాలను అవమానించినందుకు గానూ ఇషాంత్?కు మ్యాచ్ ఫీజులో 25శాతం జరిమానా విధించింది ఐపీఎల్ అడ్వైజరీ కమిటీ. అలాగే ఓ డీమెరిట్ పాయింట్?ను కేటాయించింది. ఆదివారం సన్?రైజర్స్ హైదరాబాద్?తో జరిగిన మ్యాచ్?లో ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఇషాంత్ శర్మ ఉల్లంఘించినట్లు బీసీసీఐ ఓ ప్రకటనలో తెలిపింది. "ఇషాంత్ శర్మ ఐపీఎల్?లోని ఆర్టికల్ 2.2 ప్రకారం లెవల్ 1 తప్పును అంగీకరించాడు. లెవల్ 1 ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకుగానూ మ్యాచ్ రిఫరీ తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నాడు" అని బీసీసీఐ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.కాగా, ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.2 ప్రకారం మ్యాచ్ సమయంలో క్రికెట్ పరికరాలు లేదా దుస్తులు, గ్రౌండ్ పరికరాలు దుర్వినియోగం చేసినవారికి జరిమానా విధిస్తారు. సాధారణ క్రికెట్ చర్యలకు విరుద్ధంగా ఉద్దేశపూర్వకంగా వికెట్లను కొట్టడం, తన్నడం, యాడ్ బోర్డులు, బౌండరీ కంచెలు, డ్రెస్సింగ్ రూమ్ తలుపులు, అద్దాలు, కిటికీలు, ఇతర ఫిక్చర్లలకు నష్టం కలిగించే విధంగా ప్రవర్తిస్తే ఈ విధమైన చర్యలు తీసుకుంటారు.కాగా, ఇషాంత్ శర్మను గుజరాత్ టైటాన్స్ ఐపీఎల్ మెగావేలంలో రూ.75 లక్షలకు కొనుగోలు చేసింది. అయితే హైదరాబాద్?తో జరిగిన మ్యాచ్?లో ఇషాంత్ భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. నాలుగు ఓవర్లలో 53 పరుగులు ఇచ్చేశాడు. ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు.కాగా, ఐపీఎల్?లో భాగంగా ఆదివారం జరిగిన మ్యాచ్?లో సన్?రైజర్స్ హైదరాబాద్?ను గుజరాత్ టైటాన్స్ చిత్తు చేసింది. ఎస్ఆర్ హైచ్? నిర్దేశించిన 153 పరుగులు లక్ష్యాన్ని 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఈ క్రమంలో 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. గిల్ (61లిబీ 43 బంతుల్లో 9 ఫోర్లు) అర్ధశతకంతో అదరగొట్టాడు. ఈ సీజన్‌లో తొలి మ్యాచ్ ఆడిన వాషింగ్టన్ సుందర్ (49బీ 29 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించాడు. రూథర్ ఫోర్డ్ (35లిబీ 16 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) ఆకట్టుకున్నాడు. హైదరాబాద్ బౌలర్లలో షమీ 2, కమిన్స్ ఒక వికెట్ పడగొట్టారు.





# బేబీ హీరోయిన్‌కు ఆఫర్లు

బేబీ సినిమాతో తెలుగు చిత్రపరిశ్రమలో స్టార్ డమ్ సంపాదించుకుంది హీరోయిన్ వైష్ణవి చైతన్య. దీంతో ఈ బ్యూటీకి తెలుగులో వరుస ఆఫర్స్ వచ్చాయి. ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ సరసన జాక్ చిత్రంలో నటిస్తుంది ఈ వయ్యారి. ఈ మూవీ ఏప్రిల్ 10న థియేటర్లలో విడుదలకానుంది. ఈ క్రమంలోనే జాక్ మూవీ ప్రమోషన్లలో భాగంగా సిద్ధు, వైష్ణవి ఫుల్ బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఇటీవల భీమవరంలోని విష్ణు కాలేజీలో నిర్వహించిన ఈవెంట్లో జాక్ చిత్రయూనిట్ సందడి చేసింది. ఈ కార్యక్రమంలో అక్కడి విద్యార్థులతో సిద్ధు, వైష్ణవి ఇంట్రాక్ట్ అయ్యారు. అక్కడి స్టూడెంట్స్ చేసిన అల్లరి, డ్యాన్సులు చూసి మురిసిపోయారు. ఈ క్రమంలోనే స్టేజ్ మీద వైష్ణవి మాట్లాడుతూ స్టూడెంట్ లైఫ్, కాలేజీ జీవితం గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. అదే సమయంలో భీమవరంలో అని మర్చిపోయి రాజమండ్రి అనేసింది. ప్రస్తుతం జాక్ సినిమా ప్రమోషన్లలో బిజీగా ఉంది హీరోయిన్ వైష్ణవి చైతన్య. కొన్ని రోజులుగా హీరో సిద్ధు జొన్నలగడ్డతో కలిసి పలు ఇంటర్వ్యూలు, ఈవెంట్లలో పాల్గొంటుంది. తాజాగా భీమవరంలో జరిగన ఈవెంట్లో పాల్గొన్న ఈ బ్యూటీ ఆ ఊరు పేరునే మర్చిపోయింది. దీంతో ఆమెకు హీరో సిద్ధు జొన్నలగడ్డ సాయం చేశారు.

# హిట్ కోసం అఖిల్ ఎదురుచూపు

టాలీవుడ్ స్టార్ కిడ్స్‌లో సరైన బ్రేక్ ఎదురుచూస్తున్న వారిలో టాప్‌లో ఉంటాడు అక్కినేని అఖిల్. వివి వినాయక్ డైరెక్షన్‌లో 'అఖిల్' సినిమాతో లీడ్ యాక్టర్‌గా డెబ్యూ ఇచ్చిన ఈ అక్కినేని యాక్టర్ ఆ తర్వాత బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయాడు. 2023లో వచ్చిన ఏజెంట్ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టడంతో ఈ సారి సరికొత్త ప్రయత్నంతో సక్సెస్ కొట్టాలనే కసితో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు అఖిల్. తాజాగా అఖిల్ 6 ప్రాజెక్ట్ అనౌన్స్‌మెంట్ లుక్ విడుదల చేశారు మేకర్స్. ప్రేమ కంటే హింసాత్మకమైన యుద్ధం మరొకటి లేదు.. అంటూ పిడికిల్ బిగించిన లుక్ ఒకటి రిలీజ్ చేశారు మేకర్స్. టైటిల్ గ్లింప్స్‌ను ఏప్రిల్ 8న విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. అఖిల్ చేతి మణికట్టుపై ఖడ్గంతో డిజైన్ చేసిన కడెంను చూడొచ్చు. అఖిల్ ఈ సారి ఏదో గట్టి ప్లాన్‌తోనే ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. వినరో భాగ్యము విష్ణు కథ ఫేం మురళీ కిశోర్ అబ్బూరు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఎస్ థమన్ సంగీతం అందిస్తున్న ఈ మూవీకి సంబంధించి పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడించనున్నారు మేకర్స్.

# ఒమన్‌లో విజయ్, రష్మిక ఎంజాయ్

## మరోసారి నెట్టింట ఫోటోలు చక్కర్లు

గత కొద్ది రోజులుగా విజయ్ దేవరకొండ-రష్మికల రిలేషన్ షిప్ గురించి ఎన్నో వార్తలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. కాని దానికి వారు సరైన క్లారిటీ ఇవ్వడం లేదు. ఓ రకంగా దోబూచులాడుతున్నారు. ఫెస్టివల్స్ ని కలిసే సెలబ్రేట్ చేసుకుంటున్నారు. వెకేషన్స్‌కి కలిసే వెళుతున్నారు. ఇద్దరిలో ఎవరి బర్త్ డే అయిన కూడా ఏదో వెకేషన్‌కి వెళ్లి అక్కడే కలిసి చేసుకుంటున్నారు. అయితే ఏప్రిల్ 5న రష్మిక బర్త్ డే కాగా, ఆమె తన బర్త్ డే సెలబ్రేషన్స్ కోసం ఒమన్ వెళ్లారు. అక్కడ దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేయగానే చాలా మంది 'విజయ్ దేవరకొండ ఎక్కడ?' అంటూ కామెంట్ చేశారు.అయితే విజయ్ దేవరకొండ తన సోషల్ మీడియాలో కొన్ని ఫొటోలు షేర్ చేయడంతో ఇద్దరు కలిసే ఉన్నారనే చర్చ మొదలైంది. విజయ్ దేవరకొండ అండ్ రష్మిక ఇద్దరు విడివిడిగా ఒమన్ వెళ్లినట్టు తెలుస్తుంది. రష్మిక కంటే ఒక్క రోజు ముందు ముంబై నుంచి విజయ్ దేవరకొండ ఒమన్‌కి బయలుదేరాడు. ఆ తర్వాత రోజు నేషనల్ క్రష్ రష్మిక వెళ్ళింది. ఇద్దరు ఒకే చోటకు వెళ్లారనే సంగతి ఆడియన్స్ అందరికీ అర్థమవుతుంది. మొదట రష్మిక మందన్నా పంచుకున్న ఫొటోలలో ఆమె సముద్రపు ఒడ్డున బోట్‌లో విందు ఆరగిస్తుంది. ఆ తర్వాత విజయ్ దేవరకొండ సముద్ర తీరంలో గుర్రపు స్వారీ చేస్తున్న ఫోటోలను, నడుస్తున్న ఫోటోలను విడుదల చేశారు. అవి చూసాక ఇద్దరు ఒకే చోట ఉన్నారని నెటిజన్స్ భావిస్తున్నారు. తమ ప్రేమ గురించి విజయ్ దేవరకొండ ఇలా క్లూ ఇచ్చాడని, వీలైనంత తొందరలోనే వారి రిలేషన్ షిప్‌కి సంబంధించి పూర్తి క్లారిటీ అయితే వస్తుందని నెటిజన్స్ అంటున్నారు. సినిమాల విషయానికి వస్తే విజయ్ దేవరకొండ హీరోగా జెర్సీ మళ్ళీరావా సినిమాల ఫేమ్ గౌతమ్ తిన్ననూరి కాంబోలో 'కింగ్‌డమ్ చిత్రం రూపొందుతుంది. కొద్ది రోజుల క్రితం సినిమాకి సంబంధించిన టీజర్ విడుదల కాగా, ఇది సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఈ సారి విజయ్ దేవరకొండ ఎలాగైన పాన్ ఇండియా హిట్ కొట్టడం కన్ఫర్మ్ అని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇక చివరిగా సికందర్ చిత్రంతో పలకరించిన రష్మిక ఇప్పుడు నటుడు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో 'ది గర్ల్ ఫ్రెండ్' చేస్తున్నారు.






# త్వరలోనే అఖిల్ పెళ్లి డేట్ అనౌన్స్ మెంట్..?

అక్కినేని మూడో తరం వారసుడు అఖిల్ సినిమాల సంగతేమో కాని పెళ్లి వార్తలతో వార్తలలో వస్తున్నాడు. కొద్ది రోజుల క్రితం జైనబ్ రవ్జీతో నిశ్చితార్థం జరుపుకున్నారు. అయితే పెళ్లి ఎప్పుడు జరుగుతుందా అని అందరు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తుండగా, దానిపై మాత్రం క్లారిటీ ఇవ్వడం లేదు. వీలైనంత తొందరలనే ఈ జంట పెళ్లి పీటలు ఎక్కనున్నట్టు తెలుస్తుంది. అయితే రీసెంట్‌గా అఖిల్, జైనాబ్ ఇద్దరూ జంటగా హైదరాబాద్ విమానాశ్రయంలో కనిపించారు. ఎయిర్ పోర్టులో ఒకరి చేయి ఒకరు పట్టుకుని నడుచుకుంటూ వెళుతున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. వీరిని ఇలా చూసిన నెటిజన్స్ పెళ్లి కళ వచ్చేసింది అంటూ కామెంట్స్ చేస్తున్నారు. అయితే ఈ జంట చాలా చూడముచ్చటగా ఉందని, పెళ్లి పనులలో వారు బిజీగా ఉన్నారేమో అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. మరికొందరు కాబోయే భార్యతో కలిసి బర్త్ డే సెలబ్రేషన్స్ కోసం టూర్ వేస్తున్నారంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఈ నెల 8న అఖిల్ పుట్టినరోజు కావడంతో స్పెషల్‌గా పుట్టినరోజు వేడుకలు జరుపుకొనేందుకే ఇద్దరు మంచి ప్లేస్‌కి వెళుతున్నారేమో అని, ఇదే అఖిల్ లాస్ట్ బ్యాచిలర్ బర్త్ డే పార్టీ అవుతుందేమో అని క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. గతంలో అఖిల్ ఓ అమ్మాయితో నిశ్చితార్థం జరుపుకున్న విషయం తెలిసిందే. తనని పెళ్లి చేసుకుంటాడు అనుకునే లోపు వారిద్దరు బ్రేకప్ చెప్పుకున్నారు. ఇక అఖిల్ చివరిసారిగా ఏజెంట్ చిత్రంతో ఆడియన్స్‌ని అలరించాడు. ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర మిక్సడ్ టాక్ తెచ్చుకుంది. ఇక అఖిల్ కొత్త ప్రాజెక్ట్ ఏంటనేది ఇప్పటి వరకు తెలియజేయలేదు. అయితే అఖిల్ బర్త్ డే సందర్భంగా అప్ డేట్ రానుందని పోస్ట్ పెట్టారు నిర్మాత నాగవంశీ. 'వినరో భాగ్యము విష్ణుకథ' ఫేమ్ మురళీ కిషోర్ అబ్బూరు ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నట్లు తెలుస్తోంది. అఖిల్ బర్త్ డే సందర్భంగా ఈ నెల 8న అధికారిక ప్రకటన రాబోతోంది. అదే రోజున ఫస్ట్ లుక్ కూడా రిలీజ్ చేయనున్నారు. ఈ చిత్రానికి 'లెనిన్' అనే టైటిల్ ఫిక్స్ చేసినట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. గ్రామీణ బ్యాక్ డ్రాప్‌లో యాక్షన్ డ్రామాగా ఈ చిత్రం రూపొందనుందని సమాచారం. ఇందులో ీలీల కథానాయిక అని అంటున్నారు.









# ఏజ్‌గ్యాప్‌పై కౌంటరిచ్చిన మాళవిక

మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ ప్రస్తుతం హృదయపూర్వం చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో మాళవిక మోహనన్ కథానాయికగా నటిస్తుంది. సత్యన్ అంతికాడ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం షూటింగ్ మొదటి షెడ్యూల్ పూర్తయినట్లు ప్రకటిస్తూ మాళవిక మోహనన్ ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో ఒక పోస్ట్‌ను పంచుకున్నారు. దీంత ఆమె పోస్ట్ పై నెటిజన్స్ ట్రోల్స్ చేశారు. మోహన్‌లాల్, మాళవిక మధ్య వయస్సు వ్యత్యాసం గురించి కామెంట్స్ చేశారు. దీంతో తన గురించి వచ్చిన నెగిటివ్ కామెంట్స్ పై మాళవిక తీవ్రంగా స్పందించింది. "నువ్వు ఇలా మనుషులను ఎలా తూకం వేస్తావో తెలుసా?" అంటూ కౌంటరిచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరలవుతుంది. మాళవిక మోహనన్, నటుడు మోహన్ లాల్ తో కలిసి సినిమా సెట్స్ పై ఫోటోస్ పంచుకుంది. మోహన్‌లాల్ సర్ సత్యన్ సర్ వంటి ప్రముఖుల నుండి నేను చాలా నేర్చుకున్నాను. సినిమాలో వాళ్ళు మ్యాజిక్ చేసే విధానం నన్ను ఆకట్టుకుంది అంటూ రాసుకొచ్చింది. చాలా ప్రతిభావంతులైన వ్యక్తులతో కలిసి పనిచేశానని, తెక్కడిలోని అందమైన కొండలు, తేయాకు తోటలలో సంతోషంగా ఒక నెల గడిపానని తెలిపింది. ప్రస్తుతం మాళవిక మోహనన్ ప్రభాస్ సరసన రాజాసాబ్ చిత్రంలో నటిస్తుంది.


Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written